TGTEL/25/A0827

# ప్రజా దివాన్

తెలుగు దినపత్రిక

prajadivvs57@gmail.com


విలేఖరులు కావలెను


అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా.. ? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా ... ? అయితే రండి ... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

సెల్ : 9440060406

నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టర్‌లు కావలెను...


సంపుటి : 3 సంచిక : 211 | శుక్రవారం 24-07-2026 | ఎడిటర్: ఎస్ ఎన్ డి మౌనిక రవికుమార్ | పేజీలు : 8 వెల 3 /-

## విద్యార్థుల డిమాండ్లకు సంపూర్ణ మద్దతు – రాహుల్ గాంధీ



- విద్యార్థుల డిమాండ్లకు సంపూర్ణ మద్దతు ప్రకటించిన రాహుల్ గాంధీ, ఇండియా కూటమి
- నీట్ పేపర్ లీక్‌పై చర్యలు, విద్యా సంస్కరణలు చేపట్టాలని డిమాండ్
- గాంధీ స్మృతి వద్ద కొవ్వొత్తుల ప్రదర్శన, విద్యార్థులకు నివాళి
- రాహుల్, ప్రియాంక సహా విపక్ష నేతలను పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత
- విద్యార్థులు ఒంటరి వారు కారని, అండగా ఉంటామని రాహుల్ హామీ
- జంతర్‌మంతర్ పరిసరాల్లో అర్ధరాత్రి వరకు ఇంటర్నెట్ సేవలు నిలిపివేత

2లో ▶

## దిల్లీ ఆందోళనలు




- దిల్లీ ఆందోళనల్లో పాల్గొన్న వారి పాస్‌పోర్టులు రద్దుకు పోలీసులు చర్యలు
- నీట్ పేపర్ లీక్, 'చలో పార్లమెంట్' నిరసనల్లో పాల్గొన్న వారిని గుర్తించే ప్రక్రియ ప్రారంభం
- బారికేడ్లు ధ్వంసం, లాఠీచార్జ్, బాష్పవాయు గోళాలతో ఉద్రిక్త పరిస్థితులు
- విద్యార్థులు, నిరసనకారులు, పోలీసులకు గాయాలు
- కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా ప్రధాన డిమాండ్
- జూలై 24న దేశవ్యాప్త శాంతియుత నిరసనలకు సీజేపీ పిలుపు
- విద్యార్థి సంఘాలకు మద్దతు ఇవ్వాలని సీజేపీ విజ్ఞప్తి
- అవాంఛనీయ ఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని విద్యార్థి సంఘాల సూచన

## ఈ తరానికి ఓపిక తక్కువ..

### 'హనీమూన్ హత్య' కేసులో సుప్రీం వ్యాఖ్యలు

- హనీమూన్ హత్య' కేసులో సోనమ్ బెయిల్‌ను రద్దు చేసిన సుప్రీంకోర్టు
- మూడు వారాల్లో లొంగిపోవాలని సోనమ్‌కు ఆదేశం
- ఈ తరానికి ఓపిక తక్కువ, ఒత్తిడిని ఎదుర్కొనే సామర్థ్యం తగ్గిందని సుప్రీం వ్యాఖ్య
- సోషల్ మీడియా ప్రభావం, చిన్న కుటుంబాల వల్ల విలువల్లో మార్పు వచ్చిందని అభిప్రాయం
- పిల్లల్లో భావోద్వేగ నియంత్రణకు కుటుంబం కీలకమని ధర్మాసనం సూచన

సమాజంలో వస్తోన్న మార్పుల కారణంగానే ఈ మధ్య కాలంలో 'హనీమూన్ హత్య' లాంటి కేసులు వెలుగుచూస్తున్నాయని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. ఈ తరం వాళ్లకు జ్ఞానం పెరుగుతున్నప్పటికీ.. ఒత్తిడిని ఎలా ఎదుర్కోవాలో తెలియట్లేదని పేర్కొంది. అందుకే వారు మరింత బలహీనంగా మారుతున్నారని తెలిపింది. సోనమ్ రఘువంశీ బెయిల్ అంశంపై విచారణ సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. భర్త రాజా రఘువంశీని హత్య చేసిన కేసులో నిందితురాలిగా ఉన్న సోనమ్‌కు సుప్రీంకోర్టు గురువారం బెయిల్ రద్దు చేసింది. ఆమె మూడు వారాల్లో లొంగిపోవాలని ఆదేశించింది. ఈ కేసు



విచారణ సందర్భంగా జస్టిస్ ఎం.ఎం. సుందరేశ్, జస్టిస్ పీబీ వరాలె ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. "మారుతున్న సమాజంలో ఇలాంటి సంఘటనలు తరచూ జరుగుతున్నాయి. నేటి తరానికి ఓపిక తక్కువ, చికాకు ఎక్కువ. వారు సమస్యలకు తక్షణ పరిష్కారాలను కోరుకుంటున్నారు. సోషల్ మీడియాలో ఎక్కువ సమాచారం అందుబాటులో ఉంటోంది.

పేజి 2లో

## అమరావతిలో క్వాంటం ఫైనాన్స్ హబ్

### రాష్ట్ర ప్రభుత్వం – పీఎన్‌బీ ఒప్పందం



- సీఎం చంద్రబాబు సమక్షంలో సంతకాలు
- సైబర్ భద్రత పటిష్టతకు ప్రాధాన్యం
- ఆర్థిక మోసాల అడ్డుకట్టకు నూతన వ్యవస్థ
- పరిశోధనలు, ఆవిష్కరణలకు పెద్దపీట
- డిజిటల్ లిటరసీపై ప్రత్యేక దృష్టి
- సైబర్ నేరాల నియంత్రణే లక్ష్యం
- డీప్ టెక్నాలజీల కేంద్రంగా అమరావతి

**అమరావతి, జూలై 23 :** అమరావతి క్వాంటం వ్యాలీలో క్వాంటం ఫైనాన్స్ ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం, పంజాబ్ నేషనల్ బ్యాంక్ మధ్య ఒప్పందం కుదిరింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పీఎన్‌బీ సీఈఓ అశోక్ చంద్ర సమక్షంలో ఈ ఒప్పందం జరిగింది.

**తొలి బ్యాంక్‌గా పీఎన్‌బీ**

దేశంలో బ్యాంకింగ్ రంగం కోసం ప్రత్యేకంగా క్వాంటం ఫైనాన్స్ ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చిన మొదటి బ్యాంక్‌గా పంజాబ్ నేషనల్ బ్యాంక్ నిలిచింది.

**సైబర్ భద్రత పటిష్టం**

ఈ హబ్ ద్వారా బ్యాంకింగ్ సేవల్లో సైబర్ భద్రతను పటిష్టం చేయడంతో పాటు ఆర్థిక మోసాలను ముందస్తుగా గుర్తించే వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. భవిష్యత్తు డిజిటల్ ఆర్థిక వ్యవస్థను సురక్షితంగా నిర్వహించేందుకు ఇది ఉపయోగపడుతుంది.

**ఒకే వేదికపైకి సంస్థలు**

పరిశ్రమలు, విద్యా సంస్థలు, స్టార్టప్‌లు, పరిశోధనా సంస్థలు మరియు ప్రభుత్వ ఏజెన్సీలను ఒకే వేదికపైకి తెచ్చేలా ఈ హబ్ పనిచేస్తుంది.

**నైపుణ్యాల పెంపునకు కృషి**

క్వాంటం కంప్యూటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాలలో పరిశోధనలు, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించడంలో ఈ హబ్ కీలకంగా మారనుంది.

2లో ▶

## విద్యార్థులకు సకాలంలో యూనిఫామ్‌లు

### నాణ్యతలో రాజీపడకుండా సరఫరా

- క్యూర్ పరిధిలో మంచినీటి ప్రణాళికలు
- అధికారులను ఆదేశించిన సిఎం రేవంత్ రెడ్డి



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే యూనిఫామ్‌ల నాణ్యతలో రాజీపడబోమని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. పంపిణీలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థుల యూనిఫామ్‌లపై అధికారులతో సీఎం సమీక్షించారు.

విద్యార్థుల యూనిఫామ్‌లు త్వరగా సరఫరా చేసేలా సంస్థలపై ఒత్తిడి తేవాలి. ఆగస్ట్ 15 నాటికి విద్యార్థులకు వాటిని అందించాలన్నారు. ఆ తర్వాత ప్రతి విద్యార్థి నుంచి అభిప్రాయాన్ని సేకరించాలి. ఆ అభిప్రాయాల ఆధారంగా వచ్చే ఏడాది యూనిఫామ్‌లు పంపిణీ చేయాలి. గత ప్రభుత్వ హయాంలో ఈ విషయంలో అడ్డగోలుగా వ్యవహరించారు. పేద పిల్లల కోసం పనిచేస్తున్నామన్న దృష్టితో అధికారులు పనిచేయాలి. వచ్చే ఏడాది జూన్ 2 నాటికే విద్యార్థులకు యూనిఫామ్‌లు అందేలా కార్యాచరణ రూపొందించాలని రేవంత్ ఆదేశించారు. ఇదిలావుంటే క్యూర్ (కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ) పరిధిలో తాగునీటి సరఫరాకు సంబంధించి సమగ్ర తాగు నీటి సరఫరా మాస్టర్ ప్లాన్‌ను రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

పేజి 2లో ▶

## ఎల్ నినో ముప్పుపై హెచ్చరిక

- రైతులు ప్రత్యామ్నాయ పంటలు వేయాలి
- క్యాబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు
- ఆరుతడి పంటల వైపు మొగ్గు చూపాలి
- విత్తన కిట్లు అందించేందుకు ఏర్పాట్లు
- నదుల అనుసంధానంతో సమస్యలకు చెక్



**అమరావతి, జూలై 23 (సదా మీకోసం):** ఎల్ నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని, రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటించాలని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఆయన మీడియాకు

పేజి 2లో ▶

## 'నేతన్న సేవ' తో ఆర్థిక దన్ను

- ఏటా 25 వేల ఆర్థిక సాయం
- ఆగస్టు 7న పథకం ప్రారంభం
- 50 ఏళ్లు దాటితే పెన్షన్
- ప్రగడ కోటయ్య జయంతి పండుగ
- టెక్స్‌టైల్స్ పార్కుల ఏర్పాటు

2లో ▶



## అప్పలరాజు అరెస్ట్ ముమ్మాటికి చట్టబద్ధమే



- జగన్‌కు చట్టంపై అవగాహన లేదు
- అప్పలరాజుపై కేసు సమంజసమే
- కొడుకు నేరాన్ని దాచే కుట్ర
- బాధితులకు కాకుండా నేరస్తులకు అండ
- చట్టం ముందు అందరూ సమానులే

2లో ▶

## సీఎం రేవంత్‌రెడ్డికి కేటీఆర్ లీగల్ నోటీసులు



- సీఎం రేవంత్‌రెడ్డికి కేటీఆర్ లీగల్ నోటీసులు
- 48 గంటల్లో బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్
- గ్లోబరీనా టెక్నాలజీస్‌పై చేసిన ఆరోపణలను ఖండించిన కేటీఆర్

## రైవాడ ఆయకట్టుకు నీటి విడుదల



TGTEL/25/A0827
ప్రజా దివాన్
తెలుగు దినపత్రిక
24-07-2026

# సంపాదకీయం

## జూలై 20: భయం బద్దలైన రోజు..

జూలై 20-- భారత ప్రజాస్వామ్య చరిత్రలో గుర్తుండిపోయే రోజు. ఎందుకని? రాజనీతిశాస్త్ర విదుషీమణి వన్యా వైదేహి భార్గవ్ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్ట్ చేసిన వ్యాఖ్యలే ఆ ప్రశ్నకు సమాధానం: 'ఎంతోకాలంగా అణచివేతకు గురవుతోన్న ప్రజాస్వామిక చైతన్యం తిరిగి కొత్త మొలకలా పునరుత్థానమవడాన్ని ఈ రోజు చూశాను-- ఆ సజీవ స్ఫూర్తి నన్ను నిలువునా ఆవహించిన అనుభూతి చెందాను. అవ్యక్తానుభూతి అది'. సోమవారం (జూలై 20) మంగళవారం (జూలై 21)లోకి క్రమిస్తున్న తొలి ఘడియల్లో వైదేహి వ్యాఖ్యలను నేను చదివాను. క్రితం రోజు ఢిల్లీ వీధుల్లో కనిపించిన దృశ్యాలు మనసులో మరోసారి కదలాడుతుండగా, విన్న మాటలు జ్ఞాపకాలుగా ప్రవహిస్తుండగా ఆ కన్నంత విన్నంతలో స్ఫూర్తిదాయక నూతన వెలుగులను దర్శించాను.మనం నియంతృత్వ పోకడల్లో పోటీలు పడే పరిస్థితి నుంచి ఎన్నికల ద్వారా గెలిచి సర్వం సహాధికారం చెలాయించే స్థితిలోకి జారిపోతున్న సందర్భంలో ఉన్నామనేది నా వాదన. ప్రతిపక్షం ఈ వాస్తవాన్ని గుర్తించి ఎన్నికల రాజకీయాల నుంచి ప్రతిఘటన రాజకీయాలకు మారాలని, మారితీరాలని నేను సునిశ్చితంగా విశ్వసిస్తున్నాను. జంతర్ మంతర్ వద్ద యువ భారతీయుల నిరసన. ప్రతిఘటన రాజకీయాలకు ఒక నిర్దుష్ట నిదర్శనం. ఈ నా అభిప్రాయాన్ని ఎనిమిది కారణాలతో విశదీకరిస్తాను.ఒకటి-- అంకెలు: జంతర్ మంతర్ నిరసన ర్యాలీలో ఎంతమంది పాల్గొన్నారనే విషయమై కచ్చితమైన, సబబైన అంచనా లేదు.

15 నుంచి 20 వేల మంది రావచ్చని నిర్వాహకులు భావించారు. ఆ ప్రకారం ఏర్పాట్లు చేశారు. అయితే నిరసన ప్రదర్శనలో పాల్గొన్న వారి సంఖ్య ఆ అంచనాకు మించి చాలా చాలా రెట్లు అధికంగా ఉన్నదనేది సందేహాతీతమైన వాస్తవం. లక్ష మందికి పైగా ఆ నిరసనలో పాల్గొని ఉంటారని డ్రోన్ కెమెరాలు తీసిన ఛాయాచిత్రాలు స్పష్టంగా సూచిస్తున్నాయి. తొలుత ఒక మార్చ్‌గా అనుకున్నది తరువాత నిరసన ప్రదర్శనగా పరిణమించింది. అంతేనా? ఎక్కడెక్కడి జనాలు వెల్లువెత్తి జనసంద్రంగా మారిన నిరసన అది. పార్లమెంటుకు వెళ్లే ప్రతి వీధీ, జనపథ్‌లోని ప్రతి బాటా మధ్యాహ్ననికి నిరసనకారులతో నిండిపోయింది. సందేహం లేదు, భారతదేశ 'ఆక్యుపై' ఉద్యమ సందర్భమిది.

రెండు-- సహజసిద్ధమైన సమీకరణ: నిరసనకారుల సంఖ్య కంటే వారి సమీకరణ తీరు ఈ నిరసన ప్రదర్శనకు విశిష్టతను సంతరింపజేసింది. అవును, అది సహజసిద్ధమైన సమీకరణ. మన దేశంలో రాజకీయ పార్టీల ర్యాలీలకు డబ్బులు, ఇతర ప్రలోభాలతో జనాన్ని సమీకరించడం పరిపాటి. అయితే ఈ నిరసన ప్రదర్శన అలా జరగలేదు. జంతర్ మంతర్‌కు చేరిన వారందరూ తమకు తాముగా వచ్చినవారే. ప్రతి ఒక్కరూ సామాజిక మాధ్యమాలలో విజ్ఞప్తులకు ప్రతిస్పందించి స్వచ్ఛందంగా వచ్చినవారే. ఎవరి ప్రయాణ ఏర్పాట్లు వారే చేసుకున్నారు. సుదూర ప్రాంతాల నుంచి నడిచి వచ్చినవారు చాలామంది ఉన్నారు.మూడు-- నిరసనకారుల్లో కొట్టొచ్చినట్టు కనిపించిన వైవిధ్యం: 'పూర్తిగా అసంగత వైవిధ్యం' అని నా స్నేహితుడు ఒకరు అభిప్రాయపడ్డారు. జంతర్ మంతర్ నిరసన ప్రదర్శనకు అరుణాచల్ ప్రదేశ్ నుంచి వచ్చిన ఒక వ్యక్తిని నేను కలుసుకున్నాను. అలాగే హిమాచల్ ప్రదేశ్‌లోని ధర్మశాల నుంచి వచ్చిన వయోజనుల బృందం ఒకటి నాకు తటస్థించింది. స్పానిష్ భాషా సాహిత్యాల విద్యార్థి ఒకరు వీల్‌చైర్‌లో వచ్చారు. డెహ్రాడూన్ నుంచి వచ్చిన బాలికల బృందం నన్ను అబ్బురపరిచింది. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, బిహార్ రాష్ట్రాలలోని అన్ని ప్రాంతాల నుంచి డజన్ల సంఖ్యలో బాల బాలికలు, యువతీ యువకులు వచ్చారు. సంపన్న కుటుంబాల పిల్లలకు మాత్రమే అందుబాటులో ఉండే ప్రైవేట్ విశ్వవిద్యాలయాల విద్యార్థినీ విద్యార్థులు ఎంతోమంది వచ్చారు. మామూలు కళాశాలలకు చెందినవారు సైతం ఎంతోమంది వచ్చారు. సరే, ప్రతిష్ఠాత్మక సివిల్ సర్వీస్‌లకు ఎంపికయ్యేందుకు ఆరాటపడే ముఖర్జీనగర్ 'ఆకాంక్షాపరులు' సైతం చాలా పెద్ద సంఖ్యలో వచ్చినట్టు నేను గమనించాను. చెప్పితీరాల్సిన విషయమేమిటంటే ఈ ఆహూతులు అందరిలోను మహిళల శాతం అత్యధికంగా ఉండడం. ఈ నిరసన ప్రదర్శనలో పాల్గొన్నవారిలో అత్యధికులు ఇటువంటి నిరసనలలో తొలిసారి పాల్గొన్నవారే కావడం మరో అవిస్మరణీయమైన వాస్తవం. అన్నట్టు, వారి కుటుంబాలు చాలావరకు భారతీయ జనతా పార్టీ

# ఈ తరానికి ఓపిక తక్కువ..

## 'హనీమూన్ హత్య' కేసులో సుప్రీం వ్యాఖ్యలు

మొదటి పేజీ తరువాయి

అందులో షేర్ అవుతున్న వాటిని నమ్మి దాన్నే జ్ఞానం అనుకుంటున్నారు" అని ధర్మాసనం వ్యాఖ్యానించింది.

మేఘాలయ ప్రభుత్వం తరపున వాదనలు వినిపించిన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా స్పందిస్తూ.. "ఈ మధ్య హనీమూన్‌కు వెళ్తోన్న భర్తలు బాడీగార్డులను వెంట తీసుకెళ్తున్న కామెడీ రీల్స్ వస్తున్నాయి. భార్యాభర్తల బంధంలో ఒకరిపై ఒకరికి ఉండే నమ్మకం క్రమంగా క్షీణిస్తోంది. గతంలో ఉమ్మడి కుటుంబాలు ఇలాంటి సమస్యను మెరుగ్గా పరిష్కరించేవి" అని పేర్కొన్నారు.

మెహతా వ్యాఖ్యలతో ఏకీభవించిన ధర్మాసనం.. "ఉమ్మడి కుటుంబంలో పెరిగినప్పుడు పెద్దవాళ్లను చూసి పిల్లలు సర్దుకుపోయే మనస్తత్వాన్ని నేర్చుకోగలుగుతారు. నిరాశను ఎలా జయించాలో తెలిసొస్తుంది. కానీ, నేడు అన్నీ చిన్న కుటుంబాలే. అలాంటి వాతావరణంలో పెరిగిన వారు చిన్న చిన్న వాటికే ఏడుస్తున్నారు. నచ్చినది దొరక్కపోతే విపరీతమైన ఆందోళనకు గురవుతున్నారు. ఈ మధ్య ఓ హోటల్‌లో చిన్నారి ఏడుస్తుంటే.. తల్లిదండ్రులు మొబైల్ ఇచ్చి ఊరుకోబెట్టారు. ఇదే ఇప్పుడు పెద్ద సమస్యగా మారింది. భావోద్వేగాలను నియంత్రించాల్సిన సమయంలో గ్యాడ్జెట్లతో సర్దిచెప్తున్నారు" అని విచారం వ్యక్తం చేసింది.

# విద్యార్థుల డిమాండ్లకు

## సంపూర్ణ మద్దతు – రాహుల్ గాంధీ

మొదటి పేజీ తరువాయి

నీట్ పేపర్ లీకేజీలో బాధ్యులపై చర్యలు తీసుకోవడంతోపాటు విద్యావ్యవస్థలో సంస్కరణలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా విద్యార్థులు చేపట్టిన ఆందోళనలకు మద్దతుగా నిలవాలని విపక్ష కూటమి నిర్ణయించింది. రాహుల్ గాంధీ నివాసంలో భేటీ అయి చర్చించిన కూటమి నేతలు.. విద్యార్థుల డిమాండ్లకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం గాంధీ స్మృతి కేంద్రం వద్దకు చేరుకొని కొవ్వొత్తుల ప్రదర్శన చేపట్టారు. నీట్ పేపర్ లీక్ కారణంగా ఆత్మహత్య చేసుకున్న విద్యార్థులకు నివాళులు అర్పించారు.

అంతకుముందు.. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు రాహుల్, ప్రియాంక సహా విపక్ష నేతలు బస్సుల్లో బయలుదేరగా వారిని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో రాహుల్ నివాసం వద్ద కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మీడియాతో మాట్లాడుతూ.. విద్యార్థులు ఒంటరి వారు కాదని, వాళ్లకు అండగా ఉంటామని ప్రకటించారు.

**జంతర్ మంతర్ వద్ద ఇంటర్నెట్ నిలిపివేత**

ఢిల్లీలో సీజేపీ కార్యకర్తలు, విద్యార్థులు ఆందోళన చేస్తున్న జంతర్‌మంతర్ వద్ద ఆంక్షలు కొనసాగుతున్నాయి. ఈ అర్ధరాత్రి వరకు అక్కడ ఒకటిన్నర కి.మీ పరిధిలో ఇంటర్నెట్ సేవలు నిలివేస్తున్నట్లు కేంద్ర హోంశాఖ ప్రకటించింది. జులై 17 నుంచి ఇప్పటివరకు ఇలా ఐదు సార్లు ఆదేశాలు జారీ చేయడం గమనార్హం.

# అప్పలరాజు అరెస్ట్ ముమ్మాటికి చట్టబద్ధమే

మొదటి పేజీ తరువాయి

**మంగళగిరి, జూలై 23:**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డికి రాజకీయాలపై, చట్టంపై కనీస అవగాహన లేదని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య విమర్శించారు. గురువారం ఎన్టీఆర్ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సీదిరి అప్పలరాజు అరెస్ట్ ముమ్మాటికి చట్టబద్ధమేనని, ఆయనను అమాయకుడని చెప్పడం జగన్ అజ్ఞానానికి నిదర్శనమని తెలిపారు.

**నేరాన్ని కప్పిపుచ్చే కుట్ర**

సీదిరి అప్పలరాజు కొడుకు బైక్‌ను వేగంగా తోలి గొర్రెల కాపరి మరణానికి కారణమయ్యాడని పేర్కొన్నారు. తన కొడుకుని రక్షించుకునేందుకు మరొక అమాయక కుర్రాడి చేత దొంగ రిపోర్ట్ ఇప్పించి, సాక్ష్యాలను మాయం చేసేందుకు అప్పలరాజు కుట్ర పన్నారని వివరించారు. దర్యాప్తులో నిజం తేలడంతోనే పోలీసులు ఆయనను అరెస్ట్ చేశారని స్పష్టం చేశారు.

**నేరస్తులకు అండగా జగన్**

తప్పు చేసిన వారిని ఖండించాల్సింది పోయి జగన్ నేరస్తులకు వత్తాసు పలకడం విచారకరమని మండిపడ్డారు. ప్రమాదంలో చనిపోయిన బీసీ కుటుంబానికి పరామర్శ అందించకుండా, అక్రమాలకు పాల్పడిన అప్పలరాజుకు మద్దతు తెలపడం ఆయన నైజానికి నిదర్శనమని తెలిపారు.

**చట్టం ముందు అందరూ సమానులే**

తప్పు చేసిన వారు ఎంతటి వారైనా చట్టం ముందు సమానులేనని, ప్రతి విషయానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని లాగడం తగదని హితవు పలికారు. నేరస్తులను వెనుకేసుకొచ్చే విధానాలను ప్రజలు అంగీకరించరని, జగన్ తన వైఖరిని మార్చుకోవాలని సూచించారు.

# సీఎం రేవంత్‌రెడ్డికి కేటీఆర్ లీగల్ నోటీసులు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డి కి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లీగల్ నోటీసులు పంపారు. గ్లోబరీనా టెక్నాలజీస్ అంశంలో చేసిన ఆరోపణలపై 48 గంటల్లో బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

"ఎలాంటి ఆధారాలు లేకుండా సీఎం రేవంత్‌రెడ్డి తప్పుడు ప్రచారం చేశారు. గ్లోబరీనా సంస్థతో నాకు ఎలాంటి ఆర్థిక సంబంధాలు, యాజమాన్య హక్కులు లేవు. గ్లోబరీనా నా బినామీ కంపెనీ అనడం.. సీబీఎస్ఈ కాంట్రాక్టులు ఇప్పించాననడం పూర్తిగా అవాస్తవం. అత్యున్నత రాజ్యాంగ పదవిలో ఉంటూ నిరాధార ఆరోపణలు చేయడం సరికాదు. రాజకీయ లబ్ధికోసమే నా ప్రతిష్ఠను దెబ్బతీసేలా దురుద్దేశపూర్వక వ్యాఖ్యలు చేశారు. గడువులోపు క్షమాపణ చెప్పకపోతే సివిల్, క్రిమినల్ చర్యలతో పాటు పరువు నష్టం దావా వేస్తాం" అని కేటీఆర్ అన్నారు.

# రైవాడ ఆయకట్టుకు నీటి విడుదల

మొదటి పేజీ తరువాయి

దేవరాపల్లి(అనకాపల్లి): ఖరీఫ్ వరి సాగుకు సంబంధించి రైవాడ ఆయకట్టుకు జలాశయం నుంచి 250 క్యూసెక్కుల నీటిని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి గురువారం విడుదల చేశారు. కుడి కాల్వ ద్వారా 100, ఎడమ కాల్వ ద్వారా 150 క్యూసెక్కుల దిగువకు వదిలారు. జలాశయంలో నీటి నిల్వ తక్కువ ఉన్న నేపథ్యంలో నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని రైతులను కోరారు. నీటి విడుదలకు ముందు గంగాదేవికి జలహారతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైవాడ జలాశయ ఛైర్మన్ పోతల పాత్రునాయుడు, మాజీ ఎంపీపీ కెలపర్తి భాస్కరరావు, రైవాడ జలాశయం డీఈఈ సత్యం నాయుడు, సాగునీటి సంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సకాలంలో యూనిఫామ్‌లు

మొదటి పేజీ తరువాయి

జీహెచ్ఎంసీ, మల్కాజిగిరి, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్లతో పాటు విలీన మున్సిపాలిటీల్లోనూ తాగు నీటి సరఫరాలో ఏకరూపత ఉండాలని చెప్పారు. రానున్న 50 ఏళ్ల అవసరాలకు తగినట్లు మాస్టర్ ప్లాన్ ఉండాలని ముఖ్యమంత్రి గారు సూచించారు. హైదరాబాద్ మహానగర తాగునీటి సరఫరా, సీవరేజీ బోర్డు పరిధిలోని పనులపై ముఖ్యమంత్రి ఎంసీఆర్‌హెచ్ఆర్‌డీలోని బోధి పెవిలియన్‌లో సమీక్ష నిర్వహించారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావం నెలకొనడంతో తాగునీటి సరఫరాపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. హైదరాబాద్ చుట్టూ ఉన్న తాగునీటి వనరులను అనుసంధానించా లని చెప్పారు. ఏదైనా కారణాలతో ఒక సోర్స్ నుంచి నీరు సరఫరా కాకపోయినా మరో సోర్స్ నుంచి వచ్చే నీటిని ఆయా ప్రాంతాలకు సరఫరా చేసేందుకు అనుసంధానత ఉపయోగపడుతుందని అన్నారు.

జీహెచ్ఎంసీ పరిధిలో అనేక సంవత్సరాలుగా పలు ప్రాంతాల్లో మూడు నాలుగు రోజులకు ఒకసారి తాగునీరు సరఫరా చేస్తున్నారని, ఇక ముందు ఆ పరిస్థితి ఉండకూడదని ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఆయా ప్రాంతాలకు రోజు విడిచి రోజు నీరు సరఫరా చేసేందుకు అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని ఆదేశించారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న తాగునీటి సరఫరా పనులను ఏడాదిన్నరలోపు కచ్చితంగా పూర్తి చేయాలని అధికారులకు తేల్చిచెప్పారు. ఎస్టీపీల నిర్మాణ పనులపై ముఖ్యమంత్రి గారు ఆరా తీశారు. ఎస్టీపీల నిర్మాణాన్ని నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎక్కడైనా న్యాయపరమైన సమస్యలు ఉంటే వాటిని వేగంగా పరిష్కరించుకునేందుకు ప్రయత్నించాలని చెప్పారు. తాగునీటి సరఫరాకు సంబంధించిన పనులు, ఎస్టీపీల నిర్మాణ పనుల ప్రగతిపై ప్రతి నెల తనకు నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. పనుల పురోగతి తెలుసుకునేందుకు వీలుగా డ్యాష్‌బోర్డును ఏర్పాటు చేయాలని సూచించారు. రానున్న రోజుల్లో పరిశ్రమలు, వివిధ నిర్మాణ పనుల్లో గ్రే వాటర్ వాడేలా నిబంధనలు రూపొందించి అమలు చేయాలని సూచించారు. సమీక్షలో మున్సిపల్ వ్యవహారాల ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్ గారు, సీఎం సెక్రటరీ మాణిక్ రాజ్ , జల మండలి ఎండీ కె అశోక్ రెడ్డి , జేఎండీ మయాంక్ మిట్టల్ తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తమ్మినేని ముందస్తు బెయిల్ పిటిషన్‌పై తీర్పు రిజర్వ్

అమరావతి: మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం ముందస్తు బెయిల్ పిటిషన్‌పై ఏపీ హైకోర్టు తీర్పు రిజర్వ్ చేసింది.




శ్రీకాకుళంలో రూ.4 కోట్ల విలువైన భూకబ్జా కుట్ర కేసులో తమ్మినేని, ఆయన భార్య వాణి, కుమారుడు వెంకట శ్రీరామ చిరంజీవి నాగ్ నిందితులుగా ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేశారు. తమ్మినేని తరఫున న్యాయవాది హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్లు దాఖలు చేశారు. పిటిషన్లపై ఇరువర్గాల వాదనలు ముగిశాయి. ఈ అంశంపై ఈనెల 27న హైకోర్టు తీర్పు వెలువరించనుంది.

# అమరావతిలో క్వాంటం ఫైనాన్స్ హబ్



మొదటి పేజీ తరువాయి

**డిజిటల్ లిటరసీ పెంచాలి**

అమరావతిని డీప్ టెక్నాలజీల కేంద్రంగా మార్చడమే తమ సంకల్పమని సీఎం పేర్కొన్నారు. వినియోగదారులలో డిజిటల్ లిటరసీని పెంచేందుకు ప్రభుత్వాలు, బ్యాంకులు కలిసి పనిచేయాలని పీఎన్‌బీ ఉన్నతాధికారులకు సూచించారు.

**సురక్షిత బ్యాంకింగ్ సేవలు**

డిజిటల్ అరెస్ట్, సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేసేలా క్వాంటం టెక్నాలజీ ద్వారా అత్యుత్తమ భద్రత అందించాలని సీఎం కోరారు. డిజిటల్ బ్యాంకింగ్‌ను పటిష్టం చేసేందుకే ఈ హబ్ ఏర్పాటు చేస్తున్నామని పీఎన్‌బీ సీఈఓ వివరించారు. ఈ కార్యక్రమంలో అమరావతి క్వాంటం మిషన్ డైరెక్టర్ సీవీ శ్రీధర్ పాల్గొన్నారు.

# ఢిల్లీ ఆందోళనల్లో పాల్గొన్నవారి పాస్‌పోర్టులు రద్దు!

మొదటి పేజీ తరువాయి

ఢిల్లీ: నీట్ పేపర్ లీక్ , చలో పార్లమెంట్ ఆందోళనల్లో పాల్గొన్న వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకునేందుకు పోలీసులు సిద్ధమవుతున్నారు. నిరసనల్లో పాల్గొన్న వారిని గుర్తించి, వారి పాస్‌పోర్టులు కూడా రద్దు చేయాలని ఢిల్లీ పోలీసులు నిర్ణయించినట్లు సమాచారం. ఈ మేరకు పోలీసు వర్గాలు వెల్లడించాయి. దీనిపై ఇప్పటికే కార్యాచరణ కూడా ప్రారంభమైనట్లు తెలుస్తోంది.

నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్న ప్రధాన డిమాండ్‌తో కాక్రోచ్ జనతాపార్టీ (సీజేపీ) చేపట్టిన చలో పార్లమెంట్ సోమవారం ఉద్రిక్తంగా మారిన సంగతి తెలిసిందే. పార్లమెంట్ పరిసరాల్లో ఏర్పాటు చేసిన బారికేడ్లను ధ్వంసం చేసి, విద్యార్థులు, సీజేపీ నేతలు నిరసనలు చేపట్టారు. పరిస్థితులు ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు బాష్పవాయు గోళాలు ప్రయోగించడంతోపాటు, లాఠీ ఛార్జ్ చేశారు. ఈ క్రమంలో పలువురు ఆందోళనకారులు, పోలీసులకు కూడా గాయాలయ్యాయి.

**24న దేశవ్యాప్త నిరసనలకు పిలుపు**

ఆందోళనపై పోలీసుల తీరును నిరసిస్తూ శుక్రవారం దేశవ్యాప్తంగా శాంతియుత నిరసనలు చేపడుతున్నట్లు సీజేపీ ప్రకటించింది. ఈ నిరసనకు మద్దతివ్వాలని విద్యార్థి సంఘాలను కోరింది. ఈ క్రమంలో విద్యా సంస్థలు మూతపడనున్నాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా స్థానిక విద్యార్థి నేతలు అప్రమత్తంగా ఉండాలని విద్యార్థి సంఘాలు కోరాయి.

# ఎల్ నినో ముప్పుపై హెచ్చరిక

మొదటి పేజీ తరువాయి

**ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు**

ఈ ఏడాది ఆగస్టు తర్వాత ఎల్ నినో ప్రభావం తీవ్రంగా ఉంటుందని, సాధారణం కంటే 51 శాతం వర్షపాతం తగ్గే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరించినట్లు తెలిపారు. రైతులు సాంప్రదాయ పంటలకు బదులుగా ఆరుతడి, ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని సూచించారు. భూగర్భ జలాలు పడిపోయే ప్రమాదం ఉన్నందున బోర్లు వేయవద్దని కోరారు. రైతులను ఆదుకునేందుకు వ్యవసాయ శాఖ ద్వారా విత్తన కిట్లు అందిస్తామని స్పష్టం చేశారు.

**నదుల అనుసంధానంతో ప్రయోజనం**

గోదావరి, కావేరి నదుల అనుసంధానం వల్ల పలు రాష్ట్రాలకు ఎంతో మేలు జరుగుతుందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారని తెలిపారు. జల వనరుల క్రమబద్ధీకరణ ద్వారా తాగు, సాగునీటి సమస్యలను పరిష్కరించవచ్చని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా ఈ ప్రతిపాదనపై సానుకూలంగా ఉందని వెల్లడించారు.

**గేమ్ ఛేంజర్‌గా భోగాపురం విమానాశ్రయం**

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధికి గేమ్ ఛేంజర్‌గా మారుతుందని చెప్పారు. ఆగస్టు 1న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ విమానాశ్రయాన్ని ప్రారంభించనున్నారని, అందుకు తగిన ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు కెఎస్. విశ్వనాథన్ పాల్గొన్నారు.

# 'నేతన్న సేవ' తో ఆర్థిక దన్ను

మొదటి పేజీ తరువాయి

**అమరావతి, జూలై 23 :**

రాష్ట్రంలో చేనేత కళాకారులు గౌరవప్రదమైన జీవనం సాగించడమే లక్ష్యంగా 'నేతన్న సేవ' పథకానికి శ్రీకారం చుడుతున్నామని చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత తెలిపారు. గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఈ పథకం ద్వారా ఏటా 51,952 మందికి రూ.25 వేల ఆర్థిక సాయం అందిస్తామని వెల్లడించారు.

**సంక్షేమ పథకాలతో లబ్ధి**

చేనేతలకు ఉచిత విద్యుత్, ఎన్టీఆర్ భరోసా కింద రూ.4 వేల పెన్షన్ అందిస్తున్నామని తెలిపారు. మగ్గం నేతన్నలకు ఏడాదికి రూ.81,640, మరమగ్గం నేతన్నలకు రూ.94,000 లబ్ధి చేకూరుతోందన్నారు. నూలు కొనుగోలుపై 15 శాతం సబ్సిడీ ఇస్తూ, ఆప్కో చరిత్రలో తొలిసారి టీటీడీతో ఒప్పందం చేసుకున్నామని పేర్కొన్నారు.

**ప్రగడ కోటయ్య జయంతి**

ఈ నెల 26న చేనేత నాయకుడు ప్రగడ కోటయ్య జయంతిని చీరాలలో రాష్ట్ర పండుగగా నిర్వహించనున్నట్లు తెలిపారు. చేనేతలకు 365 రోజుల పాటు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని, రాష్ట్రవ్యాప్తంగా టెక్స్‌టైల్స్ పార్కులు, క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు.

**హామీల అమలుపై స్పష్టత**

గత ప్రభుత్వం ఇచ్చిన ఏ హామీని నెరవేర్చలేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ ఫైలుపై మొదటి సంతకం చేసి మాట నిలబెట్టుకుందని అన్నారు. చంద్రబాబు పాలనలోనే చేనేత రంగానికి స్వర్ణయుగం సాధ్యమవుతుందని మంత్రి సవిత తెలిపారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు పునాది..
# శ్రీకృష్ణ వేణి టాలెంట్ స్కూల్...

- అదునాతనమైన పరిజ్ఞానంతో విద్య బోధన
- ప్రతిరోజు టాలెంట్ టెస్ట్‌తో జ్ఞానం పెంపొందించుట
- పది ఫలితాల్లో ఉమ్మడి జిల్లా ప్రథమ ర్యాంక్
- 100% ఉత్తీర్ణత సాధించిన కృష్ణవేణి టాలెంట్ స్కూల్











ప్రజా దివాస్ తెలుగు దినపత్రిక TGTEL/25/A0827











సిరిసిల్ల/ జూలై 23
ప్రజా దివాస్

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జిల్లా కేంద్రంలో గత 19 సంవత్సరాలుగా ఉన్నత విద్య అవకాశాలను విద్యార్థుల భవిష్యత్ ప్రణాళికలకు ముందస్తుగా పునాది వేస్తూ ముందుకు వెళ్తున్న శ్రీకృష్ణ వేణి టాలెంట్ స్కూల్ ఈ పాఠశాలలో విశాలమైన తరగతి గదులు ఉత్తమ ఉపాధ్యాయులు విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ ప్రతి సంవత్సరం పది ఫలితాల్లో ఉత్తమ ర్యాంకుల సాధన లక్ష్యంగా ముందుకు వెళ్తూ విద్యార్థుల భవిష్యత్తుకు ఐఐటి, ఎంసెట్ నీట్ మరియు ఒలంపిడ్ ఫౌండేషన్ కోర్స్ విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధతో హ్యాండ్ రైటింగ్ చేయించడం విద్యతోపాటు ఆత్మ రక్షణ కొరకు కరాటే క్లాసులు గేమ్స్ డాన్స్ ప్రోగ్రామ్స్ వంటివి మాపాఠశాలలో నిర్వహిస్తున్నామని పాఠశాల ప్రిన్సిపాల్ కం కరస్పాండెంట్ పల్లె రాజిరెడ్డి అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దిన దినం విద్యావ్యవస్థలో వస్తున్న మార్పులను గమనిస్తూ ఎప్పటికప్పుడు అధునాతనమైన పద్ధతులను అవలంబిస్తూ విద్యార్థుల భవిష్యత్తు ప్రణాళికలను ముందస్తుగా అమలు చేస్తూ విద్యావ్యవస్థలోనే అనేక మార్పులతో ఉన్నతమైన మార్పులు చేస్తూ ప్రతి సంవత్సరం మా పాఠశాల విద్యార్థులు పది ఫలితాల్లో జిల్లా స్థాయి మార్కులు సాధించి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసలు అందుకోవడం జరిగిందని విద్యార్థుల తల్లిదండ్రుల సహకారంతో దినదినం అభివృద్ధి చెందుతూ కంప్యూటర్ కోర్స్ ఏఐ టెక్నాలజీని విద్యార్థులకు అందించడం జరుగుతుందని పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఉన్నతమైన ఫలితాలను సాధించడానికి నాణ్యత ప్రమాణాలతో కూడిన విద్యను అందించి ఉన్నత శిఖరాలకు వెళ్లే విధంగా మా పాఠశాల విద్యార్థులకు ప్రతిరోజు టాలెంట్ టెస్ట్ నిర్వహించి వారి జ్ఞానాన్ని గుర్తించడం జరుగుతుందని చదువుతోపాటు అన్ని రకాల యాక్టివిటీస్ నిర్వహిస్తూ మా అధ్యాపక బృందం ఎల్లవేళలా కృషి చేస్తుందని ఉన్నతమైన ఫలితాలను సాధించడంలో కృషి చేస్తున్న మా పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడం జరుగుతుందని అందుకు సహకరిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు

# వరంగల్ జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ రంగ అభివృద్ధి ఉపాధి
## అవకాశాలపై పార్లమెంట్లో ప్రశ్నించిన డా.కడియం కావ్య

– వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య

ప్రజా దివాస్

వరంగల్ జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ రంగ అభివృద్ధి, ఉపాధి అవకాశాల సృష్టిపై వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య పార్లమెంట్ లో ప్రశ్నించారు. జిల్లాలో కేంద్ర పథకాల అమలు, వాటి ఫలితాలపై కేంద్ర ప్రభుత్వాన్ని వివరాలు కోరారు.ఈ మేరకు వరంగల్ ఎంపీ అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి రవ్‌నీత్ సింగ్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. గత మూడేళ్లలో ప్రధాన మంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ (పీఎంఎఫ్ఎమ్ఈ) పథకం కింద వరంగల్ జిల్లాలో 147 ప్రాజెక్టులు మంజూరయ్యాయని కేంద్రం వెల్లడించింది. ప్రస్తుతం 171 యూనిట్లు కార్యకలాపాలు నిర్వహిస్తుండగా, వీటి ద్వారా రూ.18.91 కోట్ల పెట్టుబడులు సమకూరాయి.రూ.4.15 కోట్ల సబ్సిడీ మంజూరై 549 మందికి ఉపాధి లభించినట్లు తెలిపింది.ఈ అంశంపై స్పందించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, వ్యవసాయాధారిత జిల్లాగా ఉన్న వరంగల్‌లో ఫుడ్ ప్రాసెసింగ్ రంగ విస్తరణ రైతులు, యువతకు ఎంతో ప్రయోజనకరమని పేర్కొన్నారు. పంట అనంతర నష్టాల నివారణ, వ్యవసాయ ఉత్పత్తులకు విలువ, గ్రామీణ ఉపాధి పెంపు లక్ష్యాలతో కేంద్ర పథకాలను మరింత సమర్థంగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.వరంగల్ జిల్లాలో మరిన్ని ప్రాసెసింగ్ యూనిట్లు, నిల్వ కేంద్రాలు, విలువ



ఆధారిత పరిశ్రమలు ఏర్పాటుకు కేంద్రం ప్రత్యేక దృష్టి సారించాలని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య కోరారు. వరంగల్ రైతాంగానికి మెరుగైన మార్కెట్ అవకాశాలు కల్పించడంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెంచే దిశగా కేంద్ర ప్రభుత్వం కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు.

# ఇసుక వాహనాలను అడ్డుకున్న గ్రామస్థులు

ప్రజా దివాస్ / జులై 23 / కోటగిరి,పోతంగల్:

ఇసుక రవాణా చేసేస్తున్న ట్రాక్టర్లను పొతంగల్? మండలం కల్లూర్?లో గ్రామస్తులు అడ్డుకున్నారు.అనుమతుల్లేకుండా అడ్డూఅదుపు లేకుండా తిరుగుతున్న ఇసుక ట్రాక్టర్లపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం పోతంగల్? మండలం,కల్లూర్? గ్రామంలో ట్రాక్టర్లను అడ్డుకున్నారు.పర్మిషన్ పేరుతో ఒక్కో ట్రాక్టర్?తో రెండు ట్రిప్పుల వరకు



ఇసుకను తోలుతున్నారని వారు మండిపడ్డారు.తెల్లవారు జామున సైతం ఇసుక రవాణా చేస్తుండడం వల్ల పొలాలకు వెళ్లే రైతులకు, స్కూళ్లకు వెళ్లే విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలిపారు. పరిమిషన్లు లేకుండా ఇసుక రవాణా జరుగుతున్నా సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవట్లేదని ఆరోపించారు.కొడిచర్ల గ్రామం నుండి ఇసుక కల్లూరు మీదుగా తరలిస్తుండడంతో రోడ్లు పాడవుతున్నాయని, బ్రిడ్జిలు కూలిపోతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. పగలు రాత్రి తేడాలేకుండా విచ్చలవిడిగా అక్రమ ఇసుక రవాణా చేస్తు వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తున్న అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటం పలు అనుమానాలకు తావిస్తుందని వారంటున్నారు..

# జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించిన ఏఐఎస్ఎఫ్

- స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి
- జీవో నెం. 7, 8, 9లను రద్దు చేసి పాత విధానంలోనే ఫెలోషిప్‌లు, స్కాలర్‌షిప్‌లు అమలు చేయాలి
- ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను బలోపేతం చేసి విద్యకు బడ్జెట్‌లో 20% నిధులు కేటాయించాలి
- విద్యాశాఖకు వెంటనే పూర్తి స్థాయి మంత్రిని నియమించాలి
- ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శి కుర్ర రాకేష్, మంద అనిల్ కుమార్

రాజన్న సిరిసిల్ల జూలై 23 ప్రజా దివాస్
విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ (ఏఐఎస్ఎఫ్) రాజన్న సిరిసిల్ల జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించి ఆందోళన నిర్వహించారు. అనంతరం జిల్లా ఇంచార్జ్ రాంరెడ్డి గారికి పలు విద్యా సమస్యలపై సమగ్ర వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి కుర్ర రాకేష్, మంద అనిల్ కుమార్ మాట్లాడుతూ... రాష్ట్రంలో వేలాది మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు నెలల తరబడి విడుదల కాకపోవడంతో పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఉన్నత విద్యను కొనసాగించలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పెండింగ్‌లో ఉన్న అన్ని స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెం. 7, 8, 9 కారణంగా పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఫెలోషిప్‌లకు దూరమవుతున్నారని ఆరోపించారు. ఈ జీవోలను వెంటనే రద్దు చేసి, గతంలో అమలులో ఉన్న విధానంలోనే ప్రతి అర్హ విద్యార్థికి ఎలాంటి ఆంక్షలు లేకుండా స్కాలర్‌షిప్‌లు, ఫెలోషిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు అనేక చోట్ల శిథిలావస్థకు చేరుకున్నాయని, పైకప్పులు ఊడిపోవడం, గోడలు పగిలిపోవడం, వర్షం వస్తే తరగతి గదుల్లోకి నీరు రావడం, తాగునీరు, మరుగుదొడ్లు, ఫర్నిచర్, విద్యుత్, ప్రయోగశాలలు, గ్రంథాలయాలు వంటి కనీస సౌకర్యాలు కూడా లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలను అత్యవసరంగా మరమ్మతులు చేసి అవసరమైన కొత్త భవనాలు నిర్మించి, అన్ని మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో వేల సంఖ్యలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులు, అధ్యాపకులు మరియు బోధనేతర సిబ్బంది పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. నాణ్యమైన విద్య అందించాలంటే శాశ్వత నియామకాలు చేపట్టడం అత్యవసరమని అన్నారు. విద్యను అభివృద్ధి చేయాలంటే రాష్ట్ర బడ్జెట్‌లో కనీసం 20 శాతం నిధులను విద్యారంగానికి కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయకుండా రాష్ట్ర అభివృద్ధి సాధ్యం కాదని పేర్కొన్నారు. ప్రభుత్వ హాస్టళ్లు, గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల్లో నాణ్యమైన భోజనం, స్వచ్ఛమైన తాగునీరు, వైద్య సేవలు, భద్రత, పరిశుభ్రతతో పాటు అన్ని మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు అధిక ఫీజులు, డొనేషన్లు, పుస్తకాలు, యూనిఫాంల పేరుతో విద్యార్థులను దోపిడీ చేస్తున్నాయని విమర్శించారు. ఫీజు నియంత్రణ చట్టాలను కఠినంగా అమలు చేసి,




విద్యా హక్కు చట్టం--2009 ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత ప్రవేశాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. "మద్యం శాఖకు మంత్రులు ఉన్నారు కానీ విద్యాశాఖకు పూర్తి స్థాయి మంత్రి లేకపోవడం అత్యంత బాధాకరం. రాష్ట్ర భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యారంగాన్ని ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదు. తక్షణమే పూర్తి స్థాయి విద్యాశాఖ మంత్రిని నియమించి విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలి" అని డిమాండ్ చేశారు. ప్రభుత్వం విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించకపోతే జిల్లా, రాష్ట్ర స్థాయిలో మరింత ఉధృతమైన ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఏఐఎస్ఎఫ్ జిల్లా గర్ల్స్ కన్వీనర్ బర్రెంకల శ్రీహారిక, ఉపాధ్యక్షురాలు బోధసి ప్రవళిక నాయకులు ఆంజనేయులు,వీస ముదసర్ షరీఫ్, ఎం.ఎ రెహాన్, ఆయన్, వైభవ్, మనీష్, గౌతమి, మౌనిక మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలు మరింత మెరుగు పడాలి

- ఎంఈఓలు, హెచ్ ఎంలతో సమీక్ష సమావేశాలు నిర్వహించాలి
- ప్రతి విద్యాలయాన్ని క్రమం తప్పకుండా తనిఖీ చేయాలి
- ఆన్లైన్లో అన్ని వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేయించాలి
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- పీజీఐ పై విద్యాశాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష



రాజన్న సిరిసిల్ల, జూలై -23 ప్రజా దివాస్
ప్రభుత్వ విద్యాలయాల్లోని విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలు మరింత మెరుగు పడాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. పర్ఫామెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్ (పీజీఐ) పై జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్.. జిల్లా విద్యాశాఖ అధికారి మొండయ్య, కో ఆర్డినేటర్లతో కలిసి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు.పర్ఫామెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్ (పీజీఐ)లో భాగంగా జిల్లాకు వివిధ అంశాల్లో వచ్చిన గ్రేడింగ్, పాయింట్స్ తదితర విషయాలపై ఆరా తీశారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలు మరింత మెరుగు పడేలా ఒక ప్రణాళిక రూపొందించాలని, దానికి అనుగుణంగా ముందుకు వెళ్లాలని ఆదేశించారు. ఇంగ్లీష్, మ్యాథ్స్, సైన్స్ తదితర పాఠ్యాంశాల్లో ప్రతిభ చూపేలా, విద్యార్థులు అన్ని ప్రశ్నలకు సమాధానాలు చెప్పేలా, రాసేలా తీర్చిదిద్దాలని సూచించారు. జిల్లా విద్యాధికారి తమ పరిధిలోని మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ హెచ్ ఎంలతో సమీక్ష సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ హెచ్ ఎంలు షెడ్యూల్ ప్రకారం తమ పరిధిలోని అన్ని విద్యాలయాల్లో తనిఖీ చేసి.. ఆ వివరాలు నమోదు చేయాలని తెలిపారు. టీచర్ల ట్రైనింగ్ వివరాలు, అన్ని విద్యాలయాల్లో కంప్యూటర్లు, ట్యాబ్ లు, ఇంటర్నెట్ కనెక్షన్, ఐ ఎఫ్ బీ ప్యానెల్స్, టాయిలెట్స్, తరగతి గదులు, మైదానం, ఇతర మౌలిక సదుపాయాల పూర్తి సమాచారాన్ని ఆన్లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు. అన్ని విభాగాల్లో ఉత్తమ పనితీరు చూపాలని, విద్యా రంగంలో జిల్లాలో మెరుగైన స్థానంలో ఉండేలా ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. సమావేశంలో జిల్లా విద్యాధికారి మొండయ్య, కో ఆర్డినేటర్లు తదితరులు ఉన్నారు.

# ఐదు లక్షల్లోనే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తి

- ప్రభుత్వ ఆర్థిక సహాయం.. నెరవేరిన స్వప్నం
- దశాబ్దాల కల నెరవేరిన వేళ
- అద్దె భారం.. ఇబ్బందులు దూరం
- సొంత ఇంట్లో సంబురం
- ఇప్పటివరకు 3,470 ఇండ్ల నిర్మాణాలు పూర్తి
- లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో రూ.216 కోట్లు జమ

రాజన్న సిరిసిల్ల/చందుర్తి, జూలై -23 ప్రజా దివాస్
అర్హులైన వారు రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో నిర్మించుకోవాలనే సదుద్దేశంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇండ్ల పథకంతో సొంత ఇంటి కల నెరవేరతున్నది. రూ.ఐదు లక్షల ఆర్థిక సహాయంతోనే లబ్ధిదారుల దశాబ్దాల కల సాకారమై వారి స్వగృహం సొంతమవుతున్నది. అద్దె భారం, ఇబ్బందులు దూరమై ఆ ఇందిరమ్మ ఇండ్లు ఆనందం, ఆత్మ గౌరవ ప్రతీకకు వేదికగా నిలుస్తున్నాయి. జిల్లాలో ఇప్పటివరకు 3,470 ఇండ్లు పూర్తి కాగా, రూ. 216 కోట్లు లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో జమ అయ్యాయి. అర్హులైన వారు సొంతిల్లు కట్టుకునేలా ఆర్థిక సాయం అందించి మద్దతుగా నిలవాలని ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకానికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా అర్హులు తమ సొంత స్థలంలోనే నిర్మించుకునేందుకు దరఖాస్తులు ఆహ్వానించి.. ఇండ్ల నిర్మాణానికి దశల వారీగా మొత్తం రూ. ఐదు లక్షలు అందజేస్తుంది.

## వేగంగా ఇండ్ల నిర్మాణాలు..

ప్రజా ప్రభుత్వం ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. జిల్లా అధికార యంత్రాంగం పక్కా ప్రణాళిక ప్రకారం



పథకాన్ని లబ్ధిదారులకు అందిస్తూ.. వారి ఇబ్బందులు దూరం చేస్తుంది. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తరచూ సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ.. అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ.. పనుల్లో వేగం పెరిగేలా మార్గ నిర్దేశం చేస్తున్నారు. దీంతో ప్రజా ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకుంటూ తమ కలను సాకారం చేసుకుంటున్నారు.
రూ. 216 కోట్లు బ్యాంక్ ఖాతాల్లో జమ మొత్తం ఇండ్లు 7,367మంజూరు చేశారు. 5,932 ఇండ్లకు ముగ్గు పోశారు. బేస్ మెంట్ స్థాయిలో 5,138 ఉన్నాయి. గోడల స్థాయిలో 4,534 ఉండగా, 4,229 ఇండ్లు స్లాబ్ స్థాయిలో ఉన్నాయి. 3,470 ఇండ్లు పూర్తి అయ్యాయి. లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో మొత్తం 216 కోట్ల రూపాయలు నేరుగా జమ అయ్యాయి. ఇండ్లు పూర్తి అయి.. పండుగ వాతావరణంలో గృహ ప్రవేశాలు పూర్తి అయ్యాయి. ప్రభుత్వ సహాయం..సద్వినియోగం.. జిల్లాలోని చందుర్తి మండలం కట్టలింగంపేట గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులు తమ సొంత స్థలంలో ప్రజా ప్రభుత్వం విడతల వారీగా అందజేసిన ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకొని రూ. 5 లక్షలలోపే తమ సొంత ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకొని తమ దశాబ్దాల కలను నెరవేర్చుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం



ప్రవేశపెట్టిన పథకంతో పడుతున్న ఇబ్బందులు, అద్దె భారాలు దూరమై స్వగృహకల నెరవేరిందని వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం అందించిన సహాయం లోనే అధికారుల సూచనల మేరకు లబ్ధిదారులు ప్రతి పనికి ప్రణాళిక ప్రకారం డబ్బులు ఖర్చు చేసి ప్రభుత్వ ఆర్థిక సహాయంతోనే ఇండ్లను పూర్తి చేసుకోవడం మంచి పరిణామం.ఐదు లచ్చల ఇల్లు అయింది..మారుపాక నర్సవ్వ, కట్టలింగంపేట, చందుర్తి మండలం సొంత ఇల్లు లేక మస్తు కిరాయి ఇండ్లల్ల తిరిగినం.

## మాకు దేవునోలే ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిరు.

ఆల్లు ఇచ్చిన రూ. ఐదు లచ్చలోనే ఇల్లు అయింది. కిరాయి బాధలు తప్పినయి. మాకు ఇల్లు ఇచ్చిన ఎమ్మెల్యే ఆది శ్రీన్ననకు, కలెక్టర్ మేడమ్ అగ్రవాల్ కు పది వేల దండాలు. ఇల్లు లేక చాలా ఇబ్బంది పడ్డం పల్లికొండ మౌనిక, కట్టలింగంపేట, చందుర్తి మండలం నా పేరు పల్లికొండ మౌనిక. మేము సొంత ఇల్లు లేక చాలా ఇబ్బంది పడ్డం. అద్దె ఇంట్లో ఉండి కిరాయి చెల్లిస్తూ ఆర్థికంగా సమస్యలు ఎదురుకున్నాము. ఇందిరమ్మ ఇండ్ల పథకానికి దరఖాస్తు చేసుకొని రాష్ట్ర ప్రభుత్వం అందించిన రూ. 5 లక్షల్లోనే ఇల్లు కట్టుకున్నాం. ఇల్లు ఇప్పించి.. ఆర్థిక సహాయం మంజూరు చేయించిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ గారికి ధన్యవాదాలు.

# ప్రభుత్వ విప్, శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ చొరవతో పట్టణంలో నెరవేరుతున్న పేదల కల

- రూ.1,325 కే నిరుపేదలకు నూతన విద్యుత్ మీటర్లు అందించిన చైర్మన్ పుల్కం రాజు
- సురక్షిత విద్యుత్ సరఫరా కోసమే మీటర్ల మంజూరు
- కరెంటు సమస్యలకు శాశ్వత పరిష్కారం: మున్సిపల్ చైర్మన్

వేములవాడ/ప్రజాదివాస్ జూలై 23
వేములవాడ పట్టణంలోని 13, 14, 15 వార్డులలో విద్యుత్ మీటర్లు లేని నిరుపేద కుటుంబాలకు సగం ధరకే నూతన కనెక్షన్లు మంజూరు చేసినట్లు





మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు తెలిపారు. స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఎన్పీడీసీఎల్ (చీఫ్ఇజా) అధికారులతో మాట్లాడి, బిపిఎల్ (ధీమా) పథకం ద్వారా కేవలం 1,325 రూపాయలకే నిరుపేద లబ్ధిదారులకు కొత్త విద్యుత్ మీటర్లను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ... గతంలో నిరుపేదలు మీటర్లు లేక కరెంటు తీగలకు నేరుగా వైర్లు వేసి విద్యుత్తును ఉపయోగించుకునే వారని, దాంతో అనేక ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయిన దుస్థితి ఉండేదని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవతో నిరుపేదల కల నెరవేరుతోందన్నారు. విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ప్రమాదరహితంగా ప్రతి ఇంట్లో మీటర్ ఉండాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు. కిలోమీటర్ కంటే ఎక్కువ దూరం ఉన్న చోట విద్యుత్ కనెక్షన్ అవసరమైతే కేవలం నాలుగు, ఐదు వేల రూపాయలు చెల్లిస్తే కొత్త స్తంభాలు వేసి సరఫరా అందిస్తారని పేర్కొన్నారు. నూతనంగా మీటర్లు పొందిన లబ్ధిదారులు సక్రమంగా విద్యుత్ బిల్లులు చెల్లించి ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తుమ్ మధు, టీజీఎన్పీడీసీఎల్ డీఈ వెంకటరమణ, ఏఈ సిద్ధార్థ, టీజీఎన్పీడీసీఎల్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీపై దాడి ప్రజాస్వామ్యానికే ప్రమాదకరం: చైర్మన్ పుల్కం రాజు

- వేములవాడలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన
- రాహుల్ గాంధీపై జరిగిన దాడి ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా అభివర్ణన

వేములవాడ /ప్రజాదివాస్ జూలై 23



కేంద్ర ప్రభుత్వ ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీకి మద్దతుగా వేములవాడలోని తిప్పాపురం రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ... ఢిల్లీ నిరసన కార్యక్రమంలో రాహుల్ గాంధీపై జరిగిన దాడి రాజ్యాంగం, ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా అభివర్ణించారు. ప్రజల తరపున ప్రశ్నించే నాయకుడి గొంతును అణిచివేయాలని కేంద్రంలోని భాజపా ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. రాహుల్ గాంధీకి పెరుగుతున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకే ఇటువంటి కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. రాజ్యాంగం, లౌకిక విలువల పరిరక్షణకు కాంగ్రెస్ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మధు, మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి, పలువురు కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

# నేడు విద్యాసంస్థల బంద్ విజయవంతం చేయాలి

- ఎస్ ఎస్ యు ఐ సిరిసిల్ల వర్కింగ్ ప్రెసిడెంట్ మీడిదొడ్డి భానుకుమార్
- విద్యార్థి సంఘాల ఐక్యవేదిక బందు పిలుపు
- వరుస పేపర్ లీకేజీ విద్యార్థుల జీవితాలతో చెలగాటమా
- కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్

ముస్తాబాద్/ జూలై 23 ప్రజా దివాస్



దేశవ్యాప్తంగా కలకలం రేపిన నీట్ పరీక్షల పేపర్ లీకేజీలు, అవకతవకలను నిరసిస్తూ ఈనెల 24న తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బందుకు విద్యార్థి సంఘాల ఐక్య వేదిక పిలుపునిచ్చింది. పరీక్షల నిర్వహణలో వరుస వైఫల్యాలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.దేశ విద్యా వ్యవస్థను తీవ్ర సంక్షోభంలోకి నెట్టిందని ఆరోపించారు. నీట్ పేపర్ లీకేజీ ఘటనతో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. 24న జరిగే రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ ను విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యాసంస్థల యాజమా న్యాలు, తల్లిదండ్రులు, మేధావులు సంపూర్ణ మద్దతు తెలిపి విజయవంతం చేయాలని విద్యార్థి సంఘాల ఐక్య వేదిక విజ్ఞప్తి చేసింది

# కేటీఆర్ పై అభిమానం చాటుకున్న చిప్పలపల్లి రైతు

ముస్తాబాద్ /జూలై 23 ప్రజా దివాస్





రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి గ్రామంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కొమ్మటి అంజలి రాజమల్లు తన వ్యవసాయ పొలంలో తన అభిమాన నాయకుడు బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన సందర్భంగా తన వ్యవసాయ పొలంలో హ్యాపీ బర్త్డే కేటీర్ సర్ అని రాసి తన అభిమానాన్ని చాటుకున్నాడు కేటీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో చల్లగా ఉండాలని ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా కోరుకున్నాడు మరియు కేటీఆర్ తెలంగాణ ముఖ్యమంత్రి మరియు దేశంలోని ఉన్నత పదవులు పొందాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు ఇదేవిధంగా ప్రతి సంవత్సరం తన అభిమాన నాయకుడు కేసీఆర్ పేరు కేటీఆర్ పేరు రాసి తన వరి వ్యవసాయ పనులు మొదలు పెడితే పంటలు సమృద్ధిగా పండుతాయని నమ్మకం ఆ రైతుకు కలిగిందన్నారు?

# రైతులకు గ్రామసభల ద్వారా ఎల్‌నినో ప్రభావంపై అవగాహన కల్పించాలి

- జలసిరి పనులను వేగవంతం చేయాలి
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించాలి
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- రైతు గ్రామసభలు, జలసిరి, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై సంబంధిత అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్

రాజన్న సిరిసిల్ల, జూలై -23 ప్రజా దివాస్



ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో జిల్లాలోని రైతులందరికీ గ్రామసభల ద్వారా స్పష్టమైన అవగాహన కల్పించాలని, ప్రత్యామ్నాయ పంటలు సాగుచేసేలా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.గురువారం ఉదయం ఎల్‌నినో ప్రభావంపై రైతులతో గ్రామసభలు నిర్వహించడం, జలసిరి కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న పనుల గ్రౌండింగ్, పురోగతి, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయడంపై వ్యవసాయ, పంచాయతీ రాజ్, గృహనిర్మాణ శాఖల అధికారులతో కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఆయా కార్యక్రమాల పురోగతిని మండలాల వారీగా తెలుసుకుని, క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు.ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా రైతు గ్రామ సభల ద్వారా జిల్లాలోని రైతులందరికీ ప్రత్యామ్నాయ పంటల సాగు, వర్షపాతం లోటు, భూగర్భ జలాల తగ్గుదల, రిజర్వాయర్లలో వర్షం నీటి సంరక్షణపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రతి మండల ప్రత్యేక అధికారి వారానికి కనీసం రెండు గ్రామసభలకు హాజరై రైతులతో నేరుగా మాట్లాడాలని సూచించారు. క్షేత్రస్థాయిలో వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులతో సమన్వయం చేసుకుంటూ ఆరుతడి, ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కల్పించాలని, ఆయా పంటలకు అవసరమైన విత్తనాలు అందుబాటులో ఉన్న విషయాన్ని రైతులకు తెలియజేయాలని ఆదేశించారు.జలసిరి కార్యక్రమంలో భాగంగా రూపొందించిన యాక్షన్ ప్లాన్ ప్రకారం పనులను వేగవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు.ఫామ్ పాండ్లు, బోర్‌వెల్ రీచార్జ్, ఇతర అన్ని నీటి సంరక్షణ పనులను పెద్ద సంఖ్యలో గ్రౌండింగ్ చేసి, వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని సూచించారు.మండలాల వారీగా పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో సమన్వయం చేసుకుంటూ క్షేత్రస్థాయిలో పనులు వేగంగా జరిగేలా చూడాలని, జలసిరి పనులకు సంబంధించి నూతన ప్రతిపాదనలను త్వరితగతిన సమర్పించాలని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిని వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మండలాల వారీగా మంజూరైన ఇండ్లు, నిర్మాణాల ప్రస్తుత స్థితిగతులు, పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.మొదటి దశలో మంజూరైన ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసేందుకు ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్ళాలని, రెండవ విడతలో అర్హులైన, ఇండ్లు నిర్మించుకునేందుకు ఆసక్తిగా ఉన్న లబ్ధిదారులకు ఇండ్లు మంజూరు చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా గుడిసెలు, రేకుల ఇళ్లలో నివసిస్తున్న అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు సమస్యలు ఎదురైతే సంబంధిత అధికారులు సమన్వయం చేసుకుంటూ పరిష్కరించాలని, నిర్మాణంలో ఉన్న ఇండ్ల పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.టెలీ కాన్ఫరెన్స్ లో హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, డీఏఓ అఫ్జల్ బేగం, ఎంపీడీఓ లు, మండల వ్యవసాయ అధికారులు, హౌసింగ్ డీఈ, ఏఈ లు, ఏపీఓలు, పాల్గొన్నారు.

# వేములవాడ 10వ వార్డులో నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం

- విప్ ఆది శ్రీనివాస్ చొరవతో లో-వోల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం
- పట్టణంలో నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం: మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు
- నెరవేరిన 10వ వార్డు ప్రజల కల: కౌన్సిలర్ సంగీత-శ్రీకాంత్ హర్షం
- టీజీఎన్పీడీసీఎల్ విలీనంతో మెరుగైన విద్యుత్ సేవలు

వేములవాడ/ప్రజాదివాస్ జూలై 23



వేములవాడ మున్సిపాలిటీ 10వ వార్డులో గత కొంతకాలంగా లో వోల్టేజ్ విద్యుత్ సమస్యతో స్థానిక ప్రజలు, వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయంపై స్థానిక కౌన్సిలర్ సిరిగిరి సంగీత--శ్రీకాంత్ ప్రత్యేక దృష్టి సారించి, సమస్య తీవ్రతను ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లారు. వార్డు ప్రజల కష్టాలను గుర్తించిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తక్షణమే స్పందించి, టీజీఎన్పీడీసీఎల్ ఉన్నతాధికారులతో ఫోన్లో మాట్లాడి వార్డుకు నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేయించారు.అధికారులు యుద్ధప్రాతిపదికన ఏర్పాటు చేసిన ఈ నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, స్థానిక కౌన్సిలర్ సిరిగిరి సంగీత--శ్రీకాంత్‌తో కలిసి గురువారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ... గతంలో సెస్ పరిధిలో ఉన్న విద్యుత్ వ్యవస్థ టీజీఎన్పీడీసీఎల్‌లో విలీనమైన నాటి నుంచి వేములవాడ పట్టణంలో వినియోగదారులకు ఎంతో నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్ సేవలు అందుతున్నాయని కొనియాడారు. పట్టణంలో ఇళ్లు కలిగి ఉండి విద్యుత్ మీటర్లు లేని నిరుపేద వినియోగదారులకు కూడా ప్రభుత్వం తక్కువ ధరలోనే కొత్త మీటర్లను మంజూరు చేస్తూ సేవలను వేగంగా విస్తరిస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక శ్రద్ధ వహించడం వల్లే పట్టణంలో ఏళ్ల తరబడి ఉన్న అనేక విద్యుత్ సమస్యలు, లో వోల్టేజ్ ఇబ్బందులు ఒక్కటొక్కటిగా శాశ్వతంగా పరిష్కారమవుతున్నాయని స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో టీజీఎన్పీడీసీఎల్ డీఈ వెంకటరమణ, ఏఈ సిద్ధార్థ, కౌన్సిలర్ తుమ్మ మధు, లైన్ ఇన్స్పెక్టర్ (ఎల్.ఐ) నాగిరెడ్డితో పాటు విద్యుత్ శాఖ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు మరియు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ అరెస్టుకు నిరసనగా రుద్రంగిలో కాంగ్రెస్ ధర్నా

- కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి

రుద్రంగి మండలం/ ప్రజాదివాస్ జూలై 23



లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ అక్రమ అరెస్టును ఖండిస్తూ రుద్రంగి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ప్రధాన రహదారిపై తీవ్ర నిరసన, ధర్నా నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎర్రం గంగానర్సయ్య నాయకత్వంలో నాయకులు, కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించి, "కేంద్ర ప్రభుత్వం డౌన్ డౌన్", "బీజేపీ పార్టీ డౌన్ డౌన్" అంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎర్రం గంగానర్సయ్య మాట్లాడుతూ... ఢిల్లీలో ప్రధాని నివాసం ఎదుట శాంతియుతంగా నిరసన తెలుపుతున్న రాహుల్ గాంధీతో పాటు ఇతర ప్రతిపక్ష నాయకులను పోలీసులు అరెస్ట్ చేయడం మోదీ ప్రభుత్వ నిరంకుశ వైఖరికి, భావ ప్రకటన స్వేచ్ఛను అణచివేసే చర్యలకు నిదర్శనమని మండిపడ్డారు.
నీట్ పరీక్షలో జరిగిన పేపర్ లీకేజీలు, అవకతవకలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ వైఫల్యం వల్లే దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు, యువత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యయుతంగా జరుగుతున్న ఉద్యమాలపై పోలీసు బలప్రయోగాన్ని కేంద్రం తక్షణమే స్వస్తి చెప్పాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గండి నారాయణ, మార్కెట్ చైర్మన్ చేలుకల తిరుపతి, ఉప సర్పంచ్ మడిశెట్టి అభిలాష్, నాయకులు గద్దం శ్రీనివాస్, పల్లి గంగాధర్ మరియు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని విద్యార్థి, ఉపాధ్యాయ, ప్రజా సంఘాల నిరసన




ప్రజాదివాస్
ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన దాడిని ఖండిస్తూ గురువారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో విద్యార్థి, ఉపాధ్యాయ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం నుంచి నిజాంసాగర్ చౌరస్తా వరకు ర్యాలీగా వెళ్లిన నిరసనకారులు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి ప్రశ్నించే హక్కును కల్పించిందని, విద్యార్థుల గొంతును అణచివేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. ఢిల్లీలో జరిగిన ఘటనలో మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలకు తగిన నష్టపరిహారం అందించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అలాగే నీట్, సీబీఎస్ఈ పరీక్షల ప్రశ్నపత్రాల లీకేజీ ఘటనలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో విద్యార్థి సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమాలను అరెస్టులతో దాచలేరు... విద్యార్థుల వైపు కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుంది - ఎమ్మెల్యే జారే



ప్రజాదివాస్
దమ్మపేట మండల కేంద్రం వద్ద ప్రశ్నాపత్రాల లీకేజీలపై న్యాయమైన శాంతి యుత ఆందోళన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వం ప్రదర్శించిన అమానుష వైఖరిని నిరసిస్తూ నిర్వహించిన ఆందోళన కార్యక్రమంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ. ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పోటీ పరీక్షల్లో (నీట్ సహా) వరుసగా చోటుచేసుకుంటున్న ప్రశ్నాపత్రాల లీకేజీలతో కోట్లాది మంది నిరుద్యోగ యువత భవిష్యత్తు అనిశ్చితిలో పడిందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితులకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్. తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు.ప్రశ్నాపత్రాల లీకేజీలకు వ్యతిరేకంగా శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై లాఠీఛార్జ్ చేయడం, వారి గొంతును అణచివేసే ప్రయత్నం చేయడం ప్రజాస్వామ్య విలువలకు తీవ్ర విరుద్ధమని ఆయన మండిపడ్డారు. నీట్ అక్రమాలను ప్రశ్నించిన కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే ని,రాహుల్ గాంధీ ని, ప్రియాంక గాంధీ గారిని మరియు ఇతర నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ దమ్మపేట వైస్సార్ విగ్రహం వద్ద పార్టీ శ్రేణులతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు.నిజాలను అరెస్టులతో దాచలేరని, విద్యార్థుల భవిష్యత్తు కోసం మరియు ప్రజాస్వామ్య రక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కక్కిరాల రమేష్ , యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాక రమేష్ , స్థానిక సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు , టౌన్ అధ్యక్షులు చిట్టిబాబు , జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు , జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దిశెట్టి సత్య ప్రసాద్ ,జిల్లా కాంగ్రెస్ మహిళా ప్రధాన కార్యదర్శి పొదిలి జ్యోతి మహిళ బి బ్లాక్ అధ్యక్షులు సున్నం లక్ష్మి, సీనియర్ నాయకులు చిన్నంశెట్టి యుగంధర్ , రావు గంగాధర్ ,కేవీ సత్యనారాయణ , వాసం శ్రీను,సాయిల నరసింహారావు,రమేష్ నాయుడు,గోపి.సర్పంచ్ లు భూషణం, శ్రీనివాసరావు గారు, వెంకటేశ్వరరావు,జానకిరాం,గురుమూర్తి, గ్రామ శాఖ అధ్యక్షులు,సోషల్ మీడియా కన్వీనర్లు, వార్డు సభ్యులు, యువత, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు యువకులు పాల్గొన్నారు ....

## బోర్వెల్ రీఛార్జి ఫిట్ పనులు ప్రారంభించిన డిఆర్డిఓలక్ష్మీనారాయణ



ప్రజాదివాస్
ఎల్లారెడ్డిపేట మండలం దేవుని గుట్ట తండా గ్రామంలో బోర్వెల్ రీఛార్జి ఫీట్స్ పనిని ప్రారంభించిన డి ఆర్ డి ఓ, లక్ష్మీనారాయణ, సర్పంచ్ సుజాత కళ్యాణ్ ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ బోర్వెల్ రీఛార్జి పెట్టు చూసుకోవడం వలన వృధాగా వెళుతున్న నీటిని బోర్లలో నీటి శాతం పెంచడానికి తోడ్పడుతుంది కావున గ్రామంలో ప్రతి ఒక్క రైతులు ఇది పనిని బీబీ రాంజీ పథకంలో చేయడం కోసం అనుకూలంగా ఉంది కాబట్టి ఇది ఒక రైతు చేసుకోవాలని కోరారు అంతేకాకుండా ప్రతి గ్రామంలో సోఫిట్స్, వాటర్ హార్వెస్టింగ్, ఫారం పండు పనులు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని పంచాయతీ కార్యదర్శి ప్రవళిక కు చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏపిడి నర్సింలు సర్పంచ్ సుజాత కళ్యాణ్ ఎంపీడీవో సత్తయ్య ఏపీఓ కొమురయ్య ఈసి రాజు, టి ఏ ప్రభాకర్ పంచాయతీ కార్యదర్శి ప్రవళిక,ఫీల్డ్ అసిస్టెంట్ చంద్రయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

## కే డి సి సి బి బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్ రెడ్డికి సన్మానం



ప్రజాదివాస్
ముస్తాబాద్ పట్టణములో గల కేడీసీసీబీ ముస్తాబాద్ బ్యాంకు కు బదిలీ పైనా వచ్చిన మేనేజర్ ఎం శ్రీనివాస్ రెడ్డి మరియు ఫీల్డ్ ఆఫీసర్ గంగాధర్ రెడ్డి ముస్తాబాద్ సహకార సంఘ అధ్యక్షులు అన్నం రాజేందర్ రెడ్డి మరియు పాలకవర్గంతొ కలిసి అరే ఇంకేం చేస్తున్నారు సన్మానించడం జరిగిందిలి ఇట్టి కార్యక్రమం లో సహకార సంఘ ఉప అధ్యక్షులు నిమ్మల రవి డైరెక్టర్ లు మట్ట వెంకట రమణ రెడ్డి, కొండం వేణు గోపాల్ రెడ్డి, పెంజర్ల బాలేల్లం, గాడిచేర్ల రామచంద్రం, ఏళ్ళ గిరిధర్ రెడ్డి, భూమయ్య పాల్గొన్నారు

## యువత ముందస్తు కేటీఆర్ జన్మదిన వేడుకలు



ప్రజాదివాస్
రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ యువత ఆధ్వర్యంలో ముందస్తుగా తెలంగాణ రాష్ట్ర మాజీ ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకొని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో యువజన నాయకులు మనోహర్ శీలం స్వామి సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి బి ఆర్ఎస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు బొంపల్లి సురేందర్రావు ఎద్దండి నరసింహారెడ్డి మాజీ పోతుగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొమ్మెట రాజమల్లు నాయకులు కోడే శ్రీనివాస్ ఆంజనేయులు జాంగిర్ వంగూరి దిలీప్ బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## ఓటర్ల నమోదు కార్యక్రమంలో అర్హులందరికీ ఓటు హక్కు కల్పించాలి: చల్మెడ

- ఓటర్ల జాబితాపై బిఆర్ఎస్ బూత్ ఏజెంట్లకు ప్రత్యేక అవగాహన
- వేములవాడ అర్బన్ మండలంలో గులాబీ శ్రేణులతో ఇన్చార్జ్ చల్మెడ భేటీ



ప్రజాదివాస్
ఓటర్ల నమోదు ప్రత్యేక సంక్షిప్త సవరణ (ూ×=) కార్యక్రమంలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు చొరవ చూపాలని వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు పిలుపునిచ్చారు. వేములవాడ అర్బన్ మండలంలోని సంకేపల్లి, ఆరేపల్లి, రుద్రవరం, అనుపురం గ్రామాల పరిధిలోని పోలింగ్ బూత్ ఏజెంట్లు, సభ్యులతో గురువారం ఆయన ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా చల్మెడ లక్ష్మీనరసింహారావు మాట్లాడుతూ... ప్రతి పోలింగ్ బూత్ లెవెల్ ఏజెంట్ ఓటర్ల జాబితాపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. కొత్తగా 18 ఏళ్లు నిండిన యువత నమోదుతో పాటు జాబితాలో సవరణలు, మార్పుల ప్రక్రియపై నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బూత్ లెవెల్ అధికారులు (దీూా)తో సమన్వయం చేసుకుంటూ అర్హులెవరూ ఓటు హక్కు కోల్పోకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు, మాజీ సర్పంచులు, బూత్ ఏజెంట్లు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడలో మోదీ, ధర్మేంద్ర ప్రధాన్ దిష్టిబొమ్మల దహనం

- రాహుల్ గాంధీ అరెస్టు రాజ్యాంగ విరుద్ధం: యూత్ కాంగ్రెస్
- విద్యార్థుల భవిష్యత్తుతో కేంద్రం చెలగాటం: న్యాత నవీన్
- నీట్ లీకేజీపై వేములవాడలో భగ్గుమన్న యూత్ కాంగ్రెస్
- కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలి

ప్రజాదివాస్
నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం నిరసన తెలపడం జరిగింది. నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు న్యాత నవీన్ నాయకత్వంలో పట్టణంలోని చెక్కపల్లి చౌరస్తా వద్ద ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ... శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై లాఠీచార్జ్ చేయడం, వారికి మద్దతుగా నిలిచిన లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని అరెస్టు చేయడం కేంద్ర ప్రభుత్వ నియంతృత్వ ధోరణికి నిదర్శనమని విమర్శించారు.పేపర్ లీకేజీలతో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టినందుకు బాధ్యత వహించాల్సింది పోయి, ప్రశ్నించే వారి గొంతు నొక్కాలని చూడటం సిగ్గుచేటన్నారు. యూత్ కాంగ్రెస్‌పై ఎన్ని అణచివేతలకు పాల్పడినా విద్యార్థులు, నిరుద్యోగుల హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనరల్ సెక్రెటరీ ఎన్నారం సాగర్, రూరల్ మండల అధ్యక్షుడు రోమాల ప్రవీణ్, కోనరావుపేట మండల అధ్యక్షుడు బండి ప్రభాకర్, అర్బన్ ఉపాధ్యక్షుడు బొమ్మ తిరుపతి, నాయకులు శశికుమార్, బడుగు వంశీ, సునీల్, ప్రదీప్, సన్నీ, సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాజు తదితరులు పాల్గొన్నారు.



# కామారెడ్డిలో ఘనంగా టీజేఏ 12వ వార్షికోత్సవం..

**-జర్నలిజంతో పాటు సమాజ సేవ కూడా ముఖ్యమే: టీజేఏ నాయకులు**

**-దేవునిపల్లి స్కూల్ విద్యార్థులకు పెన్నులు అందజేత**

**-ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసిన జర్నలిస్టులు**

ప్రజాదివాస్

సమాజంలో జర్నలిస్టులు కేవలం వార్తల సేకరణకే పరిమితం కాకుండా సేవాభావంలోనూ ముందుంటామని మరోసారి నిరూపించారు. తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీజేఏ) 12వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని కామారెడ్డి జిల్లా కేంద్రంలో జర్నలిస్టులు పలు సేవా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.



ఈ వేడుకల్లో భాగంగా దేవున్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జడ్పీహెచ్ఎస్) విద్యార్థులకు చదువుపై ఆసక్తిని పెంచేలా పెన్నులను పంపిణీ చేశారు. అలాగే, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి రోగులను పరామర్శించి వారికి పండ్లు అందించారు. ఈ సందర్భంగా టీజేఏ నాయకులు మాట్లాడుతూ.. "నిజ నిర్భయ వార్తలతో పాటు సమాజ సేవ చేయడం కూడా జర్నలిజం పరమావధి అని పేర్కొన్నారు. కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్తులోనూ ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీజేఏ నాయకులు, స్థానిక జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు.

# రేషన్ కార్డు లబ్ధిదారులకు ఈ-కేవైసీ తప్పనిసరి..

**- జూలై 31లోపు పూర్తి చేసుకోవాలి: దోమకొండ తహసీల్దార్ స్వప్న**

ప్రజాదివాస్

కామారెడ్డి జిల్లా దోమకొండ మండల తహసీల్దార్ కార్యాలయంలో గురువారం రేషన్ డీలర్లతో సమీక్ష సమావేశం



నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ స్వప్న మాట్లాడుతూ, మండలంలోని ప్రతి రేషన్ కార్డు లబ్ధిదారుడు తప్పనిసరిగా ఈ-కేవైసీ (ఈ- కేవైసీ) పూర్తి చేసుకోవాలని సూచించారు.గతంలో ఈ-కేవైసీ ప్రక్రియ నిర్వహించినప్పటికీ, ఇంకా పలువురు లబ్ధిదారులు పెండింగ్‌లో ఉన్నారని తెలిపారు. అలాంటి వారి వివరాలను రేషన్ డీలర్లకు అందజేసినట్లు పేర్కొన్నారు. జూలై 24 నుంచి 31వ తేదీ వరకు పెండింగ్‌లో ఉన్న ప్రతి లబ్ధిదారునికి ఫోన్ ద్వారా సమాచారం అందించి, రేషన్ దుకాణానికి రప్పించి వేలిముద్రల ద్వారా ఈ-కేవైసీ పూర్తి చేయాలని డీలర్లకు ఆదేశాలు జారీ చేశారు.రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబం తాము బియ్యం తీసుకునే రేషన్ దుకాణానికి వెళ్లి ఈ-కేవైసీ చేయించుకోవాలని తహసీల్దార్ కోరారు. ఈ ప్రక్రియను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయకపోతే భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని తెలిపారు.ఈ సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్, ఆర్ఐతో పాటు మండలంలోని రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లాల మాజీ డీసీసీబి చైర్మన్ భాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజాదివాస్



పోతంగల్ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో,మరియు కోటగిరి మండల కేంద్రంలోని అంబేద్కర్? చౌరస్తాలో భాస్కర్?రెడ్డి కటౌట్లను ఏర్పాటు చేశారు. కేకులు కట్ చేసి పంచిపెట్టారు. పటాకులు కాల్చారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్? నాయకులు మాట్లాడుతూ.. పోచారం శీనన్న తనయుడు భాస్కర్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉంటూ, తండ్రి మార్గంలో నడుస్తూ ప్రజాసేవ చేయాలని ఆకాంక్షించారు. కార్యకర్తలకు, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటున్న వ్యక్తి భాస్కర్ రెడ్డి అన్నారు. అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తో భేటీ అయినా: బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ ఎంపీ రవిచంద్ర

ప్రజాదివాస్

ప్రతిపాదిత హైదరాబాద్-ముంబాయి హై-స్పీడ్ రైలు (బుల్లెట్ ట్రైన్) మార్గంలో జహీరాబాద్ స్టేషన్ ను చేర్చడంతో పాటు స్టాప్ కూడా మంజూరు చేయాల్సిందిగా రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) విజ్ఞప్తి చేసింది.బుల్లెట్ ట్రైన్ కారిడార్‌కు సంబంధించిన డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్)లో తెలంగాణలోని జహీరాబాద్ రైల్వే స్టేషన్‌ను చేర్చుతూ స్టాప్ మంజూరు చేయాల్సిన ఆవశ్యకత,అవసరాన్ని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర ఆధ్వర్యాన ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్,కే.మాణిక్ రావు, మెదక్ డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ ఎం.శివకుమార్ లు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు వివరించారు.పార్లమెంట్ ప్రాంగణంలోని ఛాంబర్ లో గురువారం వారు రైల్వే మంత్రితో భేటీ అయ్యారు.ఈ సందర్భంగా వారు దేశంలో ప్రపంచ స్థాయి రవాణా వ్యవస్థలు, పారిశ్రామిక కారిడార్లు, లాజిస్టిక్స్ నెట్‌వర్క్ లు, తయారీ రంగం ద్వారా మౌలిక సదుపాయాలను విప్లవాత్మకంగా అభివృద్ధి చేస్తున్న కేంద్ర ప్రభుత్వ దూరదృష్టిని అభినందించారు. ప్రతిపాదిత హైదరాబాద్--ముంబాయి హై-స్పీడ్ రైలు కారిడార్ దేశ ఆర్థిక సమగ్రత, పారిశ్రామికాభివృద్ధి, ప్రాంతీయ అనుసంధానాన్ని మరింత బలోపేతం చేసే జాతీయ ప్రాజెక్ట్ అని మంత్రికి అందజేసిన వినతిపత్రంలో పేర్కొన్నారు.జహీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం,పరిసర ప్రాంతాల ప్రజల తరఫున ప్రతిపాదిత హైదరాబాద్--ముంబాయి హై-స్పీడ్ రైలు (బుల్లెట్ ట్రైన్) కారిడార్‌కు సంబంధించిన డీపీఆర్ లో జహీరాబాద్ రైల్వే స్టేషన్‌ను చేర్చడంతో పాటు బుల్లెట్ ట్రైన్‌కు స్టాప్ మంజూరు చేయవలసిందిగా కోరారు.జహీరాబాద్ ప్రస్తుతం దేశంలోని అత్యంత వ్యూహాత్మక పారిశ్రామిక ప్రాంతాలలో ఒకటిగా అభివృద్ధి చెందుతున్న విషయాన్ని బీఆర్ఎస్ ప్రతినిధి బృందం కేంద్ర మంత్రి దృష్టికి తెచ్చింది.భారత ప్రభుత్వం 12,656 ఎకరాల విస్తీర్ణంలో నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్- మాన్యుఫ్యాక్చరింగ్ జోన్ (నిమ్జ్ ) స్థాపనకు ఆమోదం తెలిపిందని తెలిపారు.ఇది దేశంలోనే అతిపెద్ద పారిశ్రామిక అభివృద్ధి ప్రాజెక్టులలో ఒకటని, ఇప్పటికే 8,000 ఎకరాల భూమి సేకరణ పూర్తై స్వాధీనం చేయడం జరిగిందన్నారు. అలాగే,జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ అభివృద్ధికి కూడా కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందని మంత్రి వైష్ణవ్ కు వారు వివరించారు. ఇది భవిష్యత్తులో తయారీ, లాజిస్టిక్స్, ఎగుమతులు, పారిశ్రామిక ఆవిష్కరణలకు ప్రధాన కేంద్రంగా ఎదగనుందని పేర్కొన్నారు.ఈ ప్రాజెక్టు ఏర్పాటుకు వేలాది మంది రైతులు దేశ ప్రయోజనాల దృష్ట్యా తమ వ్యవసాయ భూములను స్వచ్ఛందంగా త్యాగం చేయడం వల్ల సాధ్యమైనదని బీఆర్ఎస్ నాయకులు కేంద్ర మంత్రికి తెలిపారు.రైతుల త్యాగానికి గుర్తింపుగా ప్రపంచ స్థాయి రవాణా సదుపాయాలను కల్పించడం ద్వారా ఈ జాతీయ పెట్టుబడి వల్ల కలిగే దీర్ఘకాలిక ప్రయోజనాలను మరింత పెంచడం అవసరమని చెప్పారు.జహీరాబాద్ జాతీయ రహదారి-65పై హైదరాబాద్- ముంబాయిలను అనుసంధానిస్తూ, తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్రలకు ద్వారంగా వ్యూహాత్మక స్థానం కలిగి ఉందని వివరించారు. ఇక్కడ డ్రై పోర్ట్ అభివృద్ధికి కూడా ప్రణాళిక సిద్ధమవుతున్నదని,దీని ద్వారా కంటైనర్ రవాణా, అంతర్గత సరుకు రవాణా, ఎగుమతులు, బహుముఖ లాజిస్టిక్స్ వ్యవస్థలకు మరింత చేయూత లభిస్తుందని బీఆర్ఎస్ ప్రతినిధి బృందం సభ్యులు మంత్రి వైష్ణవ్ కు వివరించారు.అదేవిధంగా, హైదరాబాద్--నాగ్‌పూర్ ఇండస్ట్రియల్ కారిడార్ కింద జహీరాబాద్‌ను అధికారికంగా ప్రాధాన్య పారిశ్రామిక నోడ్ గా గుర్తించడం జరిగిందని తెలిపారు.దీని ద్వారా ఇది దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న పారిశ్రామిక కేంద్రాలలో ఒకటిగా నిలిచిందని చెప్పారు.నిమ్జ్, ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ, డ్రై పోర్ట్, హైదరాబాద్--ముంబాయి ఎకనామిక్, హైదరాబాద్--నాగ్‌పూర్ ఇండస్ట్రియల్ కారిడార్ల వంటి మహత్తర ప్రాజెక్టుల సమ్మేళనం జహీరాబాద్‌ను జాతీయ స్థాయిలో అత్యంత ప్రాధాన్యమైన తయారీ లాజిస్టిక్స్ కేంద్రంగా నిలబెట్టగలదన్న ఆశాభావాన్ని వ్యక్తంచేశారు. ఈ ప్రాజెక్టులు పూర్తయిన తర్వాత మూడు లక్షలకు పైగా ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ అవకాశాలు ఏర్పడి, భారీ ఎత్తున దేశీయ, విదేశీ పెట్టుబడులు ఆకర్షించబడతాయని వినతిపత్రంలో బీఆర్ఎస్ వివరించింది.భారత తయారీ, ఎగుమతుల వృద్ధికి ఇవి విశేషంగా దోహదపడతాయని,

ప్రస్తుతం జహీరాబాద్‌లో మహీంద్రా గ్రూప్, అల్లానా గ్రూప్, పిరమల్ గ్రూప్, రాక్‌వూల్, ఆల్ఫ్ ఇంజినీరింగ్, ఎంజీ ఆటోమోటివ్ వంటి ప్రముఖ సంస్థలతో పాటు అనేక ఇంజినీరింగ్, ఫార్మాస్యూటికల్, ఫుడ్ ప్రాసెసింగ్ తయారీ పరిశ్రమలు విజయవంతంగా నడుస్తున్నాయని రైల్వే మంత్రికి ఎంపీ రవిచంద్ర, ఎమ్మెల్యేలు ప్రభాకర్, మాణిక్ రావు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శివకుమార్ లు వివరించారు.అదనంగా నిమ్జ్ లో హ్యుందాయ్ మోటార్స్ ఇండియా,వేమ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ రక్షణ విభాగానికి భూములు కేటాయించడం, శంకుస్థాపనలు కూడా జరిగాయని వారు తెలిపారు.నిమ్జ్, ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు ఈ ప్రాంతంపై పెట్టుబడిదారుల విశ్వాసాన్ని స్పష్టంగా ప్రతిబింబిస్తున్నాయని వారు చెప్పారు. హై-స్పీడ్ రైలు కారిడార్‌లో జహీరాబాద్‌ను చేర్చడం ద్వారా ముంబాయి దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న తయారీ కేంద్రాలలో ఒకటైన జహీరాబాద్ మధ్య సులభమైన అనుసంధానం ఏర్పడుతుందన్నారు. దీని ద్వారా పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలు, నైపుణ్య నిపుణులు, వ్యాపార ప్రతినిధులు, అంతర్జాతీయ భాగస్వాముల రాకపోకలు వేగవంతమై, పెట్టుబడులు, ఎగుమతులు మరింతగా పెరిగి లాజిస్టిక్స్ సామర్థ్యం ఆర్థికాభివృద్ధికి విశేషంగా తోడ్పడుతుందని వినతిపత్రంలో పేర్కొన్నారు. జహీరాబాద్ దేశంలోని అగ్రశ్రేణి పారిశ్రామిక




వృద్ధి కేంద్రాలలో ఒకటిగా అవతరించి, దేశ జీడీపీ, తయారీ ఉత్పత్తి, ఎగుమతులు, లాజిస్టిక్స్ సామర్థ్యం, దీర్ఘకాలిక ఆర్థికాభివృద్ధికి కీలకంగా దోహదపడుతుందన్నారు.జహీరాబాద్‌లో హై-స్పీడ్ రైలు స్టాప్ ద్వారా కర్ణాటకలోని బీదర్, హుమ్నాబాద్, బసవకళ్యాణ్,వాటి పరిసరాలు, మహారాష్ట్రలోని ఉద్గీర్, లాతూర్ సరిహద్దు జిల్లాలు,ప్రస్తుతం ఉన్న పారిశ్రామిక క్లస్టర్లు, ప్రతిపాదిత నిమ్జ్, ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీలకు ప్రయోజనం చేకూరుతుందన్నారు.ఈ ప్రతిపాదిత కారిడార్ వెంట మూడు రాష్ట్రాల ప్రయాణికులను ఒకేసారి ఆకర్షించే ప్రత్యేక సామర్థ్యం కలిగిన ప్రాంతాలు ఉన్నాయని,ఇది దీర్ఘకాలంలో ప్రయాణికుల సంఖ్యను, ఆదాయాన్ని గణనీయంగా పెంచుతుందని తెలిపారు.జహీరాబాద్‌లో హై-స్పీడ్ రైలు స్టాప్ ఏర్పాటు వల్ల"నిమ్జ్ విజయవంతంగా అభివృద్ధి చెందుతుంది"."హైదరాబాద్--ముంబై మధ్య పారిశ్రామిక లాజిస్టిక్స్ అనుసంధానం బలోపేతమవుతుంది"."మెట్రో నగరాలకు పరిమితం కాకుండా సమతుల్య ప్రాంతీయాభివృద్ధి జరుగుతుంది"."ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీపై పెట్టుబడిదారుల విశ్వాసం మరింత పెరుగుతుంది"."స్థిరమైన ఆర్థికాభివృద్ధి, ఉపాధి అవకాశాలు ఏర్పడతాయి"."హై-స్పీడ్ రైలు నెట్‌వర్క్‌కు దీర్ఘకాలిక ప్రయాణికుల డిమాండ్, ఆదాయం పెరుగుతుంది" "మేక్ ఇన్ ఇండియా మరియు నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ లక్ష్యాలు మరింత వేగంగా సాధ్యమవుతాయి"అని వినతిపత్రంలో వివరించారు.వీటన్నింటి దృష్ట్యా జహీరాబాద్‌లోని నిమ్జ్, ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ, డ్రై పోర్ట్, ఇండస్ట్రియల్ కారిడార్ల జాతీయ ప్రాధాన్యత, 12,656 ఎకరాల భూసేకరణ, మూడు లక్షలకు పైగా ఉపాధి అవకాశాల సృష్టి తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాలను కలుపుతున్న వ్యూహాత్మక పరిధిని పరిగణనలోకి తీసుకుని,ఈ డీపీఆర్ లో జహీరాబాద్ రైల్వే స్టేషన్ ను చేర్చి, స్టాప్ మంజూరు చేయాల్సిందిగా బీఆర్ఎస్ ప్రతినిధులు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు విజ్ఞప్తి చేశారు.ఈ దూరదృష్టి గల నిర్ణయం జహీరాబాద్‌ను హై-స్పీడ్ రైలు నెట్‌వర్క్‌లో భాగం చేయడమే కాకుండా, దేశ భవిష్యత్ తయారీ కేంద్రాలలో ముంబాయితో అనుసంధానిస్తుందని వివరించారు.వేలాది రైతు కుటుంబాల త్యాగానికి తగిన గౌరవం చెల్లిస్తూ పారిశ్రామిక పోటీతత్వాన్ని బలోపేతం చేస్తూ ప్రధానమంత్రి "వికసిత్ భారత్ 2047" సంకల్పాన్ని మరింత ముందుకు తీసుకెళ్లగలదని వినతిపత్రంలో పేర్కొన్నారు.

# శ్రీ సాయి దుర్గ రెసిడెన్సి అపార్ట్మెంట్ వాసుల ఆవేదన

ప్రజాదివాస్

నందిగామ పట్టణంలోని కేవిఆర్ కాలేజీ రోడ్డులో ఉన్న శ్రీ సాయి దుర్గ రెసిడెన్సి అపార్ట్మెంట్ వాసులు తమ సమస్యలను మీడియా ముందు వెల్లడించారు పోస్ట్ ఆఫీస్ కారణంగా నివాసానికి దారి లేకుండా పోయిందని హైకోర్టు ఉత్తర్వులు అమలు కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు 2013లో అపార్ట్మెంట్‌లో ఫ్లాట్లు కొనుగోలు చేసిన సమయంలో బయట కమర్షియల్ షాపులు లేదా పోస్ట్ ఆఫీస్ వస్తాయన్న సమాచారం ఇవ్వలేదని ఫ్లాట్ యజమానులు ఆరోపించారు 2014 నుంచి ముందు భాగంలో పోస్ట్ ఆఫీస్ నిర్వహిస్తుండడంతో వాహనాలు గేటు ముందు పార్క్ చేయడం ట్రాఫిక్ కారణంగా మహిళలు వృద్ధులు చిన్నపిల్లలు



రాకపోకలకు ఇబ్బంది పడుతున్నామని తెలిపారు హైకోర్టు ఆదేశాలు బేఖాతరు ఈ సమస్యపై 2017లో హైకోర్టును ఆశ్రయించామని అపార్ట్మెంట్ వాసులకు దారి కల్పించాలని అక్రమ నిర్మాణాలు మరియు పోస్ట్ ఆఫీస్‌ను తొలగించాలని కోర్టు మూడుసార్లు ఉత్తర్వులు జారీ చేసిందని చెప్పారు 2015లోనే మున్సిపాలిటీ అధికారులు 6 వారాల్లో చర్యలు తీసుకోవాలని ఆదేశించినా ఇప్పటివరకు అమలు కాలేదని విమర్శించారు బిల్డర్లు 120 గజాల స్థలాన్ని అక్రమంగా ఉంచుకుని షాపులు నిర్మించారని వాటిని పోస్ట్ ఆఫీస్‌కు అద్దెకు ఇచ్చారని ఆరోపించారు ఈ విషయంపై ప్రశ్నిస్తే బెదిరింపులు దాడులు జరుగుతున్నాయని ప్రాణహాని ఉందని వాపోయారు స్థానిక ఎమ్మెల్యే ఆర్డీవో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా ఫలితం లేదన్నారు ✓క్షణమే పోస్ట్ ఆఫీస్‌ను వేరే ప్రాంతానికి తరలించాలని అక్రమ కమర్షియల్ నిర్మాణాలు మరియు రోడ్డుపై ఉన్న మెట్లను తొలగించి 20 కుటుంబాలకు స్వేచ్ఛగా రాకపోకలు పార్కింగ్ సౌకర్యం కల్పించాలని అపార్ట్మెంట్ అసోసియేషన్ డిమాండ్ చేసింది

# నేను ఆరోగ్యంగా ఉన్నా: అమితాబ్ బచ్చన్



'శస్త్రచికిత్స అనంతరం కోలుకోవడం కష్టం..' అంటూ బాలీవుడ్ అగ్రకథానాయకుడు అమితాబ్ బచ్చన్ పెట్టిన పోస్ట్ చూసి అభిమానులు తీవ్ర ఆందోళనకు గురైన విషయం తెలిసిందే. తాజాగా బిగ్ బీ ఆ పోస్ట్‌కు వివరణ ఇచ్చారు. తనకు ఎలాంటి శస్త్రచికిత్స జరగలేదని స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన అర్జెంటీనా-స్పెయిన్ ఫిఫా మ్యాచ్‌ను ఉద్దేశించి ఆ పోస్ట్ చేసినట్లు తెలిపారు. ఐసీయూ గురించి తాను చేసిన కామెంట్స్‌ను జనాలు తప్పుగా అర్థం చేసుకున్నారన్నారు. "నాకు ఏ సర్జరీ జరగలేదు. ఆరోగ్యంగా ఉన్నాను. నా పోస్ట్‌ను తప్పుగా అర్థం చేసుకున్నారు. శస్త్రచికిత్స తర్వాత ఐసీయూ నుంచి ఇంటికి వచ్చినప్పుడు ఎదురయ్యే క్లిష్ట పరిస్థితులను ఒక ఉదాహరణగా మాత్రమే చెప్పాను. ఛాంపియన్ ఓడిపోయినప్పుడు, ఆ ఓటమిని తట్టుకుని తిరిగి పుంజుకోవడం ఎంత కష్టమో వివరించడమే నా ఉద్దేశం. ఫిఫా ప్రపంచ కప్ ఫైనల్స్‌లో స్పెయిన్ చేతిలో అర్జెంటీనా ఓటమిని, మెస్సి పరిస్థితిని మనసులో ఊహించుకొని నేను ఆ పోస్ట్ రాశాను. కానీ, ప్రజలు అది నా ఆరోగ్యం గురించే అనుకున్నారు" అని వివరణ ఇచ్చారు. దీంతో ఆయన ఫ్యాన్స్ ఊపిరిపీల్చుకున్నారు . ప్రస్తుతం తాను ఎంతో ఆరోగ్యంగా ఉన్నట్లు తెలిపిన అమితాబ్ త్వరలోనే తాను 'కల్కి' సీక్వెల్ షూటింగ్‌లోనూ పాల్గొననున్నట్లు చెప్పారు. మంగళవారం అమితాబ్ తన ఎక్స్, బ్లాగ్‌లో శస్త్రచికిత్స గురించి పోస్ట్ పెట్టారు. ఆసుపత్రి నుంచి ఇంటికొచ్చాక కోలుకునే ప్రక్రియ అత్యంత కష్టమైందని అందులో పేర్కొన్నారు. దీంతో అందరూ ఆయనకు సర్జరీ జరిగిందని భావించారు. తాజా వివరణతో ఆ ఊహాగానాలకు చెక్ పడింది.

# ఆ నిందితులపైనే నా పోరాటం: 'అమ్మ' అధ్యక్షురాలు శ్వేతా మేనన్



మలయాళ చిత్రసీమను కుదిపేస్తోన్న హేమా కమిటీ నివేదిక వివాదంపై 'అమ్మ' (అసోసియేషన్ ఆఫ్ మలయాళం మూవీ ఆర్టిస్ట్స్) అధ్యక్షురాలు, నటి శ్వేతా మేనన్ స్పందించారు. తన పోరాటం కేవలం హేమా కమిటీ నివేదికలో లైంగిక వేధింపులకు పాల్పడినట్లు తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న 'పవర్ గ్రూప్' పైనేనని ఆమె స్పష్టం చేశారు. అటువంటి వారు తమ సంఘానికి నాయకత్వం వహించకుండా చివరి వరకు పోరాడతానని తేల్చిచెప్పారు. "గతంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కొందరు నన్ను తీవ్రంగా అవమానించి బయటకు పంపేందుకు ప్రయత్నించారు. నేను ఈ పదవిలో ఉన్నంత కాలం . హేమా కమిటీ నివేదికలో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటోన్న ఏ ఒక్కరినీ 'అమ్మ' సంఘం బాధ్యతల్లోకి రానివ్వను. దానికోసం ఎలాంటి నిర్ణయానికైనా వెనుకాడను. ఈ ఆరోపణలు ఎదుర్కొంటోన్న వారిలో కొందరి ఆర్థిక అక్రమాలపై నేను ప్రశ్నలు లేవనెత్తినప్పుడు.. వాటికి సమాధానాలు చెప్పకుండా నాపై వ్యక్తిగత నిందలు వేయడం ప్రారంభించారు. బాధితుల పక్షాన నిలబడేందుకే నా పోరాటం. పబ్లిసిటీ కోసమో, వ్యక్తిగత ప్రయోజనాల కోసమో నేను ఈ పోరాటం చేయడం లేదు" అని స్పష్టం చేశారు. తన రాజకీయ అనుబంధాలపై, నిధుల వ్యవహారంపై వస్తోన్న ఆరోపణలను కూడా ఆమె తీవ్రంగా ఖండించారు. "కేరళలో అభ్యర్థులను వెతికిపెట్టడానికి ఒక జాతీయ పార్టీ నాకు కోట్ల రూపాయలు ఇచ్చిందనడం పూర్తిగా హాస్యాస్పదం. ఏదైనా రాజకీయ పార్టీతో అనుబంధం ఉంటే దాన్ని దాచాల్సిన అవసరం నాకేంటి?. ఇలాంటి ఆరోపణలు చేస్తూ నన్ను ఎవరూ భయపెట్టలేరు. సత్యం గెలవాలన్నదే నా లక్ష్యం. 'అమ్మ' సంఘానికి మంచి రోజులు రావాలి" అని శ్వేత అన్నారు. 'అమ్మ' అధ్యక్ష పదవికి చేసిన రాజీనామాను ఉపసంహరించుకున్న శ్వేతా మేనన్.. కోర్టు స్టేతో తన బాధ్యతల్లో కొనసాగుతున్నారు.

# బాలీవుడ్ నుంచి వెళ్లిపోవడానికి కారణమిదే: ప్రియాంక



ప్రియాంకా చోప్రా తనదైన నటనతో హిందీ చిత్రపరిశ్రమలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అయితే, కెరీర్ ఉన్నత దశలో ఉన్నప్పుడు ఆమె బాలీవుడ్‌ను ఎందుకు వదిలేశారన్న ప్రశ్న చాలా కాలంగా వినిపిస్తోంది. ఈ విషయంపై ఓ ఇంటర్వ్యూలో స్పందించారు. "కొందరిని మెప్పించనందుకు.. వారు చెప్పినట్లు చేయనందుకు నా సినిమా అవకాశాలు మరొకరికి ఇచ్చారు. ఇతరులు రాజీ పడినట్లుగా.. వాళ్లకు అనుకూలంగా మారేందుకు నేను ఇష్టపడలేదు. ఈ విషయం గురించి నేను ఎక్కువగా మాట్లాడను. కొందరు అగ్ర హీరోలు నన్ను ఉద్దేశపూర్వకంగా సినిమాల నుంచి తప్పించారు. 2007లో 'సలామ్-ఎ-ఇష్క్' షూటింగ్ సమయంలో నేను మరో సినిమాలో నటించాల్సి ఉంది. ఆ చిత్ర హీరో ఒకరోజు నా సెట్‌కు వచ్చారు. తర్వాత నెలలోనే మా సినిమా షూటింగ్ ప్రారంభం కానుండటంతో.. నాకు మద్దతుగా వచ్చారని అనుకున్నా. కానీ, ఆయన ఊహించని మాట చెప్పారు. 'దర్శకుడు పొరపాటున ఈ సినిమా నీకు ఇచ్చారు. నిజానికి ఈ పాత్ర మరో హీరోయిన్ చేయాల్సింది. మనం భవిష్యత్తులో మరో సినిమా చేద్దాం. ఈ విషయం నీకు స్వయంగా చెబుదామనే వచ్చా' అని చెప్పారు. ఇలా ఒకసారి కాదు.. చాలాసార్లు జరిగింది. ఆ పరిస్థితుల్లో నా కెరీర్ గురించి ఆలోచించాను. నా నటనపైనే పూర్తి దృష్టి పెట్టాలని నిర్ణయించుకున్నాను. నా కష్టమే నా కెరీర్‌ను నిలబెట్టి, మరిన్ని అవకాశాలు తెచ్చిపెట్టింది" అని ప్రియాంక గుర్తుచేసుకున్నారు. ఇక, మహేశ్ బాబు కథానాయకుడిగా, రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న 'వారణాసి' లో ప్రియాంక కనిపించనుంది. భారీ బడ్జెట్‌తో పాన్ ఇండియా స్థాయిలో రానున్న ఈ సినిమా, వచ్చే ఏడాది ఏప్రిల్ 7న విడుదల కానుంది.



# 'జన నాయగన్'ను ఉద్దేశపూర్వకంగా లీక్ చేశారా..?: దర్శకుడు ఏమన్నారంటే

విజయ్ నటించిన 'జన నాయగన్' విడుదలకు ముందే నెట్టింట లీకైన విషయం తెలిసిందే. దీన్ని ఉద్దేశపూర్వకంగా లీక్ చేశారనే ఆరోపణలు కూడా వచ్చాయి. తాజాగా వాటిపై దర్శకుడు హెచ్.వినోద్ స్పందించారు. తమిళనాడు శాసనసభ ఎన్నికల్లో విజయ్ గెలవడం కోసం సినిమాను లీక్ చేశారనడంలో వాస్తవం లేదని స్పష్టం చేశారు. ఈ ఆరోపణలు కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. జులై 23న సినిమా విడుదల కానున్న నేపథ్యంలో దర్శకుడు మీడియాతో మాట్లాడారు. భారీ బడ్జెట్‌తో నిర్మించిన సినిమాను ఎవరైనా కావాలని లీక్ చేస్తారా? అని ప్రశ్నించారు. కావాలని చేస్తే.. అధికారులకు కొన్ని గంటలు లేదా రోజుల్లోనే విషయం తెలిసిపోతుందన్నారు. "రాజకీయ ప్రయోజనాల కోసమే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారు. ఈ విషయాన్ని ప్రజలు ఇప్పటికే అర్థం చేసుకున్నారు. విజయ్ అప్పుడే స్పందించి ఉంటే, దానిపై కూడా విమర్శలు వచ్చేవి. లీక్‌పై నిర్మాతల ఫిర్యాదు మేరకు పోలీసులు చర్యలు తీసుకున్నారు" అని తెలిపారు. సినిమా విడుదల ఆలస్యం కావడంపై వినోద్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆరునెలలు ఎంతో కష్టంగా గడిచిందన్నారు. శ్రమకు తగ్గ ఫలితం లభిస్తుందన్న నమ్మకం ఉందన్నారు.

# మనసాగదే... కొనసాగదే..



'మనసాగదే.. కొనసాగదే.. నను నన్నుగా నిలువనీయదే' అంటూ తన రాబోయే చిత్రంలో ప్రియురాలితో ప్రేమ గీతం పాడుకుంటున్నాడు కథానాయకుడు యశ్. ఆయన నాయికలు నయనతార, కియారా అద్వాణీ, హ్యూమా ఖురేషి, తారా సుతారియా, రుక్మిణీ వసంత్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతున్న సినిమా 'టాక్సిక్'. గీతూ మోహన్‌దాస్ దర్శకత్వం వహిస్తున్నారు. కేవీఎన్ ప్రొడక్షన్స్, మాన్‌స్టర్ మైండ్స్ క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. యాక్షన్ థ్రిల్లర్‌గా ముస్తాబవుతున్న ఈ చిత్రం ఆగస్టు 26న థియేటర్లలో విడుదల కానుంది. ప్రచారంలో భాగంగా ఈ సినిమాలోని 'మనసాగదే' అనే గీతాన్ని విడుదల చేసింది చిత్రబృందం. 'బలమైన మరుపేదో.. నను తాకి కనుమరుగైందే.. నా కలలో నేనున్నాక.. కలలే వెలుగన్నాక ఇటుగా రాకే కిరణమా' అంటూ ఈ పాట యశ్, తారా సుతారియాల మధ్య ప్రేమగీతంగా సాగుతోంది. సిద్ధార్థ్ బస్రూర్ ఆలపించిన ఈ గీతానికి రామ జోగయ్యశాస్త్రి సాహిత్యమందించారు.

# సీమ కారం VS కొరియన్ కిమ్‌చి.. నవ్వులు పూయిస్తున్న వీడియో!




మేర్లపాక గాంధీ దర్శకత్వంలో వరుణ్ తేజ్ హీరో గా నటిస్తున్న తాజా చిత్రం 'కొరియన్ కనకరాజు'(). ఆగస్టు 7న ఈ సినిమా విడుదల కానుంది. అందులో భాగంగా చిత్రబృందం వినూత్నంగా ప్రమోషన్స్‌ను మొదలుపెట్టింది. వరుణ్ తేజ్, హాస్య నటుడు సత్య మధ్య సాగే ఓ సరదా ప్రమోషనల్ వీడియోను విడుదల చేసింది. నెట్టింట వైరల్ అవుతున్న ఈ వీడియో ప్రేక్షకులను కడుపుబ్బా నవ్విస్తోంది. ఇందులో వరుణ్, సత్య సినిమాలోని విలన్ క్యారెక్టర్ డబ్బింగ్ గురించి మాట్లాడుకుంటూ ఉంటారు. "ఆ విలన్ పాత్ర కోసం నేను ఏకంగా ఓ కొరియన్ నటుడిని రంగంలోకి దించాను. కానీ, అతడి యాక్టింగ్, డైలాగ్ డెలివరీ మరీ సాఫ్ట్‌గా ఉంటుంది. ఇదొక పక్కా కమర్షియల్ సినిమా. విలన్ గట్టిగా అరవాలి. ఎప్పుడూ కోపంగా ఉండాలి" అని సత్యకు సూచిస్తాడు. దీంతో, ఆ కొరియన్ నటుడి చేత ఎలాగైనా గట్టిగా అరిపిస్తానని సత్య ఆ కొరియన్ యాక్టర్ దగ్గరకు వెళ్తాడు. అతను చిరంజీవి 'ఇంద్ర' సినిమాను చూస్తుంటాడు. అప్పుడు సత్య.. " సినిమాలు చూస్తే నీకు నటన రాదు. ఆ ఫీలింగ్ కడుపులో నుంచి రావాలి' అని చెప్పి ఓ వినూత్న ప్రయోగం చేస్తాడు. చాలా ఘాటైన 'కడప కిమ్‌చి' కారాన్ని ఆ విలన్‌కు తినిపిస్తాడు. అది తిన్న తర్వాత, దాని ఘాటు తట్టుకోలేక ఆ కొరియన్ నటుడు గట్టిగా, కోపంగా కేకలు పెడతాడు. మొత్తానికి రాయలసీమ కారం రుచిని ఇలా వినూత్నంగా చూపించిన ఈ ప్రమోషనల్ వీడియో సినిమాపై మరింత ఆసక్తిని పెంచుతోంది. మీరూ చూసేయండి..